మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి

టిడిపి వచ్చాక మళ్లీ పారిశ్రామిక విప్లవం

- యువత భవిష్యత్తును జగన్ అంధకారం చేశారు - జిల్లా పర్యటనలో చంద్రబాబు

ప్రజాశక్తి - దేవనకొండ/పత్తికొండ

టిడిపి మరోసారి అధికారంలోకి వచ్చి ఉంటే కర్నూలు జిల్లా పారిశ్రామిక హబ్ అయి ఉండేదని, నిరుద్యోగం అనే మాటే ఉండేది కాదని చంద్రబాబు వ్యాఖ్యానించారు. కర్నూలు పర్యటనకు వచ్చిన ఆయనకు ఓర్వకల్లు విమానాశ్రయంలో పార్టీ నేతలు ఘనస్వాగతం పలికారు. కర్నూలు, కోడుమూరు, దేవనకొండ మీదుగా పత్తికొండకు చేరుకున్నారు. పత్తికొండలో రోడ్ షో నిర్వహించారు. ఓర్వకల్లు విమానాశ్రయం దగ్గర విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఇబ్బందులను విద్యార్థులు చెప్పుకున్నారు. 'జాబు రావాలి అంటే.. బాబు రావాలి' అంటూ నినాదాలు చేశారు. జగన్ పాలనలో రాష్ట్రాభివద్ధి రివర్స్ గేరులో వెళ్తోందని చంద్రబాబు విమర్శించారు. టిడిపి అధికారంలోకి వస్తే ఉద్యోగావకాశాలు మెరుగు పడతాయని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పరిశ్రమలు తీసుకొచ్చి ప్రతి ఒక్కరికీ ఉద్యోగావకాశాలు కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని విద్యార్థులకు భరోసా ఇచ్చారు. మార్క్యాపురం గ్రామంలో నకిలీ విత్తనాల కారణంగా దిగుబడి కోల్పోయిన పత్తి పంటను పరిశీలించారు. నకిలీ విత్తనాల కారణంగా తీవ్రంగా నష్టపోయామని, ప్రజా ప్రతినిధులు కూడా కంపెనీల వారితో కుమ్మక్కై తమను దగా చేశారని పత్తి రైతులు తమ ఆవేదనను వెళ్లిబుచ్చారు. రాయలసీమలో ఒక్కప్పుడు కక్షలు ఉండేవని, తాను సీఎం అయిన తర్వాత తగ్గించానని, ఇప్పుడు వైసిపి నేతల తీరు వల్ల మళ్లీ ఫ్యాక్షన్ పెరుగుతోందని తెలిపారు. పోలీసుల పొట్ట కూడా కొట్టిన ముఖ్యమంత్రి ఈ జగన్ రెడ్డి అని మండిపడ్డారు. తప్పు చేసిన అధికారులను వదలమన్నారు. జగన్‌ను నమ్మితే జైలుకే పోతారని హెచ్చరించారు. డోన్‌లో అప్పుల మంత్రి తమ కార్యకర్త ప్రహరీ కూల్చారని, తాను అనుకుంటే ఆ హరికథల మంత్రి ఏమవుతాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం పత్తికొండ అంబేద్కర్ సర్కిల్‌లో నిర్వహించిన 'బాదుడే.. బాదుడు..'లో పాల్గొని మాట్లాడారు. కేంద్ర మాజీ మంత్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డి, మాజీ మంత్రులు ఎన్.అమరనాథ్ రెడ్డి, భూమా అఖిలప్రియ, కెఇ.కృష్ణమూర్తి, టిడిపి కర్నూలు, నంద్యాల జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, గౌరు వెంకటరెడ్డి పాల్గొన్నారు.

కోడుమూరు రోడ్డు షోలో మాట్లాడుతున్న చంద్రబాబు. ఇన్‌సెట్‌లో విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతున్న బాబు

వైసిపి నిరసన...ఉద్రిక్తత

చంద్రబాబు పర్యటనలో పత్తికొండలో ఉద్రిక్తత చోటు చేసుకుంది. చంద్రబాబు వచ్చే కాన్వాయి రూట్‌లో వైసిపి నాయకులు ఆందోళన చేపట్టారు. చంద్రబాబు కాన్వాయిని అడ్డుకునేందుకు వైసిపి శ్రేణులు పత్తికొండ, గుంతకల్లు రహదారిపై బైఠాయించారు. వికేంద్రీకరణకు చంద్రబాబు మద్దతు ఇవ్వాలని నాయకులు డిమాండ్ చేశారు. చంద్రబాబు వచ్చే రూట్లోనే ఆందోళన చేపట్టడంతో పోలీసులు భారీగా మోహరించారు. పోలీసులకు, వైసిపికి మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు చంద్రబాబు మద్దతు ఇవ్వాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు. నిరసన చేపట్టిన వారిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

నేడు చంద్రబాబు పర్యటన ఇలా...

చంద్రబాబు నాయుడు గురువారం ఆదోని నుంచి రోడ్ షో ప్రారంభించి ఎమ్మిగనూరు వరకు వెళ్లనున్నారు. అక్కడ నిర్వహించే బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడనున్నారు.

రాయలసీమ అభివృద్ధికి ఐక్య ఉద్యమం

- రాయలసీమ సదస్సుల్లో సిపిఎం పిలుపు
- పది అంశాలపై తీర్మానం

ప్రజాశక్తి-అనంతపురం

అత్యంత వెనుకబడిన రాయలసీమ సమగ్రాభివృద్ధి కోసం ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాయలసీమ సదస్సులో తీర్మానించారు. 'రాయలసీమ సమగ్రాభివృద్ధి-ఆటంకాలు' అన్న అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని గుంతకల్లు పట్టణంలో రెండు రోజుల పాటు సదస్సు జరిగింది. ఈ సదస్సు బుధవారం ముగిసింది. అనంతరం సదస్సులో చర్చించిన అంశాలు, తీర్మానాలపై సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్‌లు మాట్లాడారు. రెండురోజుల సదస్సుల్లో రాయలసీమ వెనుకబాటుతనం, సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పది అంశాలపై తీర్మానాలు చేశారు.

చేసిన తీర్మానాలు

- రాయలసీమ సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.50 వేల కోట్లు కేటాయించాలి. మూడేళ్లలో ఈ నిధులు ఖర్చు పెట్టాలి.
- రాయలసీమలోని ప్రతిపాదిత ప్రాజెక్టులన్నింటినీ మూడేళ్లలో పూర్తిచేయాలి. ఈ ప్రాంత సాగుభూమికి ఏడాదికి ఒక్క పంటకైనా నీరివ్వాలి.
- రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 20 ఏళ్ల పన్ను రాయితీ కల్పించాలి.
- కడప జిల్లాలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి.
- అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, బెల్, నాసిన్ సంస్థలు పూర్తి చేయాలి. కర్నూలులో రూ.400 కోట్లతో ట్రిపుల్ ఐటి, రైల్వే కోచ్ నిర్మాణ పరిశ్రమ స్థాపించాలి. తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై-విశాఖ పారిశ్రామిక కారిడార్ హామీ అమలు చేయాలి.
- వృత్తిదారులకు రక్షణ కల్పించాలి. చేనేతలో 11 రకాల రిజర్వేషన్లు అమలు చేయాలి. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పటిష్టంగా అమలు జరపాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా ఈ తరగతుల అభివృద్ధికి, స్వయం ఉపాధికి నిధులు కేటాయించాలి
- హంద్రీనీవాకు 80 టిఎంసిలు నీరు కేటాయించాలి. పిల్ల కాలువలు తవ్వి ఆయకట్టుకు నీరివ్వాలి.
- రాయలసీమలో మైనింగ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేయాలి. మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం రాయలసీమ ప్రాంతాభివృద్ధికి కేటాయించాలి.
- గత ప్రభుత్వ శాసనసభలో రాయలసీమకు ప్రకటించిన అభివృద్ధి పథకాలను పూర్తి చేయడంతో పాటు కొత్త పరిష్కార చర్యలను చేపట్టాలి.
- కార్పొరేట్ కంపెనీలకు వేల ఎకరాల ప్రభుత్వ భూములను అప్పజెప్పే విధానాన్ని ఆపాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మిగులు భూమిని పేదలకు పంచాలి.

సమాచారం చేరవేతలో అలసత్వం తగదు

- జడ్‌పి, జిజిహెచ్ కార్యాలయాలను సందర్శించిన ఆర్‌టిఐ యాక్ట్ కమిషనర్

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్/కర్నూలు హాస్పిటల్

పౌరులు కోరిన సమాచారాన్ని చేరవేయడంలో అలసత్వం వహించరాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కుచట్టం కమిషనర్ కాకర్ల చెన్నారెడ్డి అధికారులకు సూచించారు. ఆయన బుధవారం జడ్‌పి కార్యాలయాన్ని, ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌ను సందర్శించారు. అక్కడ సమాచార హక్కు చట్టం అమలు తీరుపై ఆరాతీశారు. సమాచార హక్కు చట్టం-2005 అమలుపై సమీక్షించారు. కార్యాలయంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లు వరుసగా పిఐఒ రిజిస్టరు-1, అప్పీలేట్ అథారిటీ - రిజిస్టరు-2, సమాచార పుస్తకం సెక్షన్ 4(1)బి తదితర రిజిస్టర్లు తనిఖీ చేసి సమాచారం కోరిన దరఖాస్తుదారునికి సమాచారం అందిస్తున్న తీరుపై వాకబు చేశారు. సమాచార హక్కు చట్టం స్ఫూర్తిని పరిరక్షించే భాద్యత ప్రభుత్వ అధికారులపై ఉన్నదన్నారు. సమాచార అందజేసే విషయంలో ఎటువంటి అలసత్వం వహించరాదని, సదరు సమాచార హక్కు చట్టం అమలును రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, దానికి అనుగుణంగా ఉండాలని కమిషనర్ ఆదేశించినట్లు తెలిపారు. జడ్‌పి సిఇఒ నాసరరెడ్డి, డిప్యూటి సిఇఒ కె.వెంకట సుబ్బారెడ్డి, డిఆర్ఒ నాగేశ్వరావు, సంబంధిత పరిపాలనా అధికారి సి.రామ్ గోపాల్ పాల్గొన్నారు. కర్నూలు ప్రభుత్వాస్పత్రిలో ఆర్‌టిఐ కమిషనర్ కేసులపై ఆరా తీశారు. ఆసుపత్రిలోని ఏ డిపార్ట్మెంట్ల మీద కేసులు వస్తున్నాయనే దానిని తెలుసుకున్నారు. సిబ్బందితో సమాచారం తెలుసుకున్నారు. సదరం , మెడికల్ రికార్డ్ సెక్షన్, జి1 మీద ఆర్‌టిఐ కేసులు వస్తున్నాయని సిబ్బంది తెలిపారు. డిఆర్ఒ నాగేశ్వరరావు, ఆసుపత్రి డిప్యూటీ సూపరిన్‌టెన్‌డెంట్ డాక్టర్ సి.ప్రభాకర్‌రెడ్డి, సిఎస్ ఆర్‌ఎంఒ డాక్టర్ వెంకటేశ్వరరావు, ఆసుపత్రి డిప్యూటీ సిఎస్‌ఆర్‌ఎంఒ డాక్టర్ హేమానలిని, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్ డాక్టర్ శివబాల నాగంజన్, డాక్టర్ కిరణ్, సీనియర్ సహాయకులు రాజశేఖర్ పాల్గొన్నారు.

జిజిహెచ్‌ను సందర్శించిన కాకర్ల చెన్నారెడ్డి

పాలన వికేంద్రీకరణతోనే అభివృద్ధి

- 25న లక్ష మందితో ప్రదర్శన
- రాయలసీమ జెఎసి నాయకులు
- రాజ్ విహార్ కూడలిలో విద్యార్థులతో మానవహారం
- మద్దతు తెలిపిన కర్నూలు ఎంపీ, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

పరిపాలన వికేంద్రీకరణతోనే ఏ రాష్ట్రంలోనైనా అభివృద్ధి సాధ్యమవుతుందని రాయలసీమ జెఎసి నాయకులు పేర్కొన్నారు. హైకోర్టు ఏర్పాటు కోసం ఈనెల 25న లక్ష మందితో నిర్వహించే ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని బుధవారం రాయలసీమ జెఎసి ఆధ్వర్యంలో కర్నూలు నగరంలోని రాజ్‌విహార్ సెంటర్‌లో విద్యార్థులతో మానవహారం నిర్వహించారు. కర్నూలు ఎంపీ డాక్టర్ సంజీవ్ కుమార్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నగర మేయర్ రామయ్య, మాజీ ఎమ్మెల్యే ఎస్‌వి.మోహన్ రెడ్డిలు పాల్గొని మద్దతు తెలియజేశారు. రాయలసీ జెఎసి నాయకులు విజయ్‌కుమార్‌రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గుండెనొప్పి రావడంతో వెంటనే ఆయనను ఆస్పత్రికి తరలించారు. జెఎసి నాయకులు పుల్లయ్య, నక్కలమిట్ట శ్రీనివాసులు, జనార్ధన్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీరాములు, సునీల్ కుమార్ రెడ్డి, చంద్రప్ప, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఆర్.కృష్ణ, సీనియర్ న్యాయవాదులు జయరాజు, ఓంకార్, సువర్ణ రెడ్డి, నారాయణ విద్యాసంస్థల డీన్ లింగేశ్వర్ రెడ్డి హాజరయ్యారు. అలాగే ఉద్యోగ సంఘం తరపున ఎపిఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సిహెచ్.వెంగల్ రెడ్డి, జవహర్ లాల్, నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాశన్న, పాండురంగారెడ్డి, 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మద్దిలేటిలు పాల్గొని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలని కోరుతూ వినూత్నంగా ప్రదర్శన చేపట్టారు.

కర్నూలు రాజ్‌విహార్ సెంటర్‌లో మానవహారం నిర్వహిస్తున్న నాయకులు

హైకోర్టు ఏర్పాటు చేసే వరకు ఉద్యమం ఆగదు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాయలసీమ అన్ని విధాలుగా అభివృద్ధిలో వెనుకబడిందని, ఈ ప్రాంత అభివృద్ధిని పాలక ప్రభుత్వాలు విస్మరించుకుంటూ వచ్చాయని తెలిపారు. శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని తీర్మానించారని అన్నారు. అందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ న్యాయ రాజధాని ఏర్పాటు చేసేందుకు ప్రకటించిందన్నారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసే వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. ఈనెల 26న లక్ష మందితో భారీ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు అన్ని పక్షాలు మద్దతు తెలియజేయాలని కోరారు. రాజకీయాలకతీతంగా కర్నూలులో హైకోర్టు ఏర్పాటుకు సాగే ఉద్యమానికి ప్రతి ఒక్కరూ సంఘీభావం తెలపాలని అన్నారు.

మద్దతు తెలుపుతున్న ఎపిఎన్‌జిఒ నాయకులు

కృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పిస్తున్న పిఎన్‌ఎం నాయకులు

సంచలనాల ఆధ్యుడు సూపర్‌స్టార్ కృష్ణ

సంతాప సభలో పిఎన్‌ఎం నేతలు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

సూపర్‌స్టార్ కృష్ణ తెలుపు సినీ పరిశ్రమలో అనేక సంచలనాలకు ఆధ్యుడని ప్రజానాట్యమండలి నాయకులు అన్నారు. కర్నూలు నగరంలోని పాత బస్తీలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రముఖ సినీ నటుడు సూపర్ స్టార్ కృష్ణ సంతాప సభను ముహమ్మద్ షరీఫ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నగర అధ్యక్షులు డి.పార్వతయ్య, జిల్లా మాజీ నాయకులు ఎస్‌ఏ.సుభాన్ మాట్లాడారు. బుర్రిపాలెం బుల్లోడు సూపర్ స్టార్ కృష్ణ ప్రజానాట్యమండలి ద్వారా అంచలంచెలుగా ఎదుగుతూ సినిమా రంగంలో సంచలనాలు సృష్టించారన్నారు. తొలికలర్ సినిమా, సినిమాస్కోప్, త్రిపాత్రాభినయం, కృష్ణ నటించిన సినిమా విదేశాలలో ప్రదర్శించడం, మల్టీస్టారర్ సినిమా, సింహాసనం వంటి పాన్ ఇండియా సినిమా, అల్లూరి సీతారామారాజు వంటి దేశభక్తి సినిమా వంటివి తీయడం ముందుగా కృష్ణకే సాధ్యమైందన్నారు. తేనెమనసులు సినిమా మొదలుకొని, శ్రీశ్రీ సినిమా వరకు అనేక సామాజిక, సాంఘిక , రాజకీయ సినిమాలలో నటించిన ఘనత సూపర్ స్టార్ కృష్ణకే దక్కిందన్నారు. తొలి తరంలో ఎన్‌టిఆర్, ఎఎన్ఆర్, మలి దశలో కృష్ణ, శోభన్ బాబు , కృష్ణంరాజు అని నాలుగో స్తంభం కూలిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని పాత్రల్లో సూపర్ స్టార్ కృష్ణ నటించారని కొనియాడారు. ఆకాశంలో ఒక తారగా సూపర్ స్టార్ కృష్ణ నిలిచి పోతారని వారు కొనియాడారు. ఈ సంతాప కార్యక్రమంలో ప్రజానాట్యమండలి నగర నాయకులు నాగస్వాములు, ఈశ్వర్, మాబాష, నూర్, మధు, పిలుపు గని ఖాన్, మద్ది, ఖాజా, ఖాదర్, గణేష్, విజయ్, సయ్యద్, శేఖర్ పాల్గొన్నారు.

గుండెపోటుతో ఎఎస్ఐ మృతి

ప్రజాశక్తి-కోడుమూరు :

కోడుమూరు టౌన్ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ సంపత్ కుమార్ డ్యూటీలో ఉండగా గుండెపోటుతో మృతి చెందారు. బుధవారం గుండెపోటు రావడంతో కోడుమూరు నుండి కర్నూలు హాస్పిటల్‌కు వెళ్తూ ఉండగా చనిపోయారు. ఈ సంఘటన తెలుసుకున్న కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ ఎఎస్ఐ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి పూలమాలతో నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

జిల్లా గ్రంథాలయ మాజీ అధ్యక్షులకు సన్మానం

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుల చిత్రపటాల ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిజి. వెంకటేష్ మాజీ రాజ్య సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమము మద్దూర్ సుభాష్ చంద్రబోస్ అధ్యక్షతన నిర్వహించారు. గ్రంథాలయాల ఉనికి కోసం అభివృద్ధి కోసం ప్రజలకు వాటి ప్రాధాన్యత కోసం ఎంతో కష్టించి ప్రభుత్వాలతో పోరాడి ప్రజలకు గ్రంథాలయ వ్యవస్థను తెచ్చిన గాడిచెర్ల హరిసర్వోత్తమరావు ,అయ్యంకి వెంకటరమణయ్య, రంగనాదన్,పాతూరినాగభూషణం తదితరులను స్మరిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మాజీ ఎంపి టీజి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థకు అధ్యక్షులుగా పని చేసి వారు చేసిన విశేష కృషిని,ప్రజలకు వారు అందించిన సేవలు మరువలేనివన్నారు. కెజి గంగాధర్ రెడ్డి, చంద్రశేఖర్ కల్కూర , అంబాల ప్రభాకర్ రెడ్డి, రామనాథరెడ్డి ,ఉచ్చప్ప, లింగం శంకర్ రెడ్డి, చెన్నకేశవరెడ్డి, వెంకటరమణారెడ్డి, ధనారెడ్డి తదితరులు గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ప్రస్తుత అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ ను కూడా సన్మానించారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయసంస్థ అధ్యక్షకార్యదర్శుల ఆద్వర్యంలో బుధవారం శ్రీలక్ష్మి స్కూల్ ఎన్ఆర్ పేట విద్యార్థినిలు డ్యాన్స్ మాస్టర్ ఎస్. సాంసా తో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేయాలి

పత్తికొండ- పత్తికొండ

శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేసి, కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని పత్తికొండ ఎమ్మెల్యే కె.శ్రీదేవి అన్నారు. బుధవారం జెఎసి ఆధ్వర్యంలో కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఎమ్మెల్యే శ్రీదేవి, సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున, సీనియర్ న్యాయవాది ఎల్లారెడ్డి లు మాట్లాడారు. శ్రీబాగ్ ఒప్పందాన్ని అమలు చేసి, రాయలసీమ ముఖ ద్వారం అయినా కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాసు, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి శ్రీరంగడు, జెఎసి నాయకులు ఆస్పరి సాయిబాబా, టిఎండి హుస్సేన్, లక్ష్మన్న, ఉపాధ్యాయ సంఘం నాయకులు ప్రసాద్ బాబు, న్యాయవాద సంఘం నాయకులు, ఎన్‌జిఒస్ నాయకులు పాల్గొన్నారు.

సీమ ద్రోహి చంద్రబాబు : ఎంఎ హాఫీజ్ ఖాన్

ప్రజాశక్తి కర్నూలు క్రైం

న్యాయ రాజధానిని వ్యతిరేకించిన ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు రాయలసీమ ద్రోహిగా మిగిలిపోతారని కర్నూలు ఎమ్మెల్యే ఎంఏ.హాఫీజ్‌ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని వైసిపి జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు కర్నూలు జిల్లాకు న్యాయ రాజధాని వద్దన్నారని, ఏమొహం పెట్టుకుని జిల్లాలో పర్యటిస్తున్నారని ప్రశ్నించారు. గతంలో పజల్ని వీర బాదుడు బాదబట్టే.. బాబును, ఆయన కొడుకును, దత్త పుత్రుడిని రాష్ట్ర ప్రజలు ఎడాపెడా బాది ఇంటికి పంపించారన్నారు. 14 ఏళ్ళు అధికారంలో ఉండి జిల్లాకు ఏ ఒక్క ప్రాజెక్టు తీసుకురాలేని, రాయలసీమకు ఏ మంచీ చేయ లేదన్నారు. దశాబ్దాల నుంచి సీమ ప్రజలు కోరుతున్న శ్రీ బాగ్ ఒప్పందాన్ని అమలు చేయలేదని అన్నారు. చంద్రబాబు ద్రోహాన్ని, కుట్రలను రాయలసీమ పౌరులు తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కర్నూలును న్యాయ రాజధానిగా అంగీకరించి, ఆ తర్వాతే మా జిల్లాలో అడుగు పెట్టాలని అన్నారు. ప్రశ్నించాల్సింది మా ప్రభుత్వాన్ని కాదన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. నాడు-నేడు కార్యక్రమం ద్వారా, విద్యా-వైద్య రంగాన్ని ప్రక్షాళన చేస్తూ, కార్పొరేట్‌కు దీటుగా పేదలకు సేవలు అందిస్తుంటే ఓర్వలేకున్నారని అన్నారు. బాబు హయాంలో విద్యారంగం అంటే నారాయణ- చైతన్యలకు రాసిచ్చావన్నారు. ఎన్ని కుట్రలు పన్నినా 2024లోనూ వైసిపిదే విజయమని హాఫీజ్‌ఖాన్ జోస్యం చెప్పారు.



సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చాటాలి

యువజనోత్సవాల ప్రారంభ సభలో కమిషనర్ భార్గవ్ తేజ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

యువత విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో కూడ ప్రతిభ చాటాలని మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ పిలుపునిచ్చారు. యువత వివేకానందుని స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన కోరారు. బుధవారం కర్నూలు సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో జిల్లా యువజనోత్సవాలు-2022 నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వివి సుబ్రహ్మణ్య కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, సెట్కూర్ సిఇఒ రమణ, మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ మహబూబ్ బాషాలు పాల్గొన్నారు. మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ మాట్లాడుతూ నిత్యం చదువుకోవడంలో నిమగ్నమయ్యే యువతను సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. జాతీయ యువజనోత్సవాలలో జిల్లాయువత ప్రతిభ కనబరచాలని కోరారు. ఇతర అధికారులు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో గెలుపొందిన వారిని డిసెంబరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు అక్కడ విజేతలను జాతీయ స్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. విద్యార్థులు అందరూ అద్భుతంగా ప్రదర్శన చేయాలన్నారు. తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన పలు ప్రదర్శనలు క్లాసికల్ డ్యాన్స్, క్లాసికల్ మ్యూజిక్, క్లాసికల్ ఇన్‌స్ట్రుమెంట్స్, ఫోక్ డ్యాన్స్, ఫోక్‌సాంగ్స్, చిత్రలేఖనం, ఫాన్సీడ్రస్, మిమిక్రీ తదితర ప్రదర్శనలతో కనువిందు చేశారు. సెట్కూరు అధికారులు, సిల్వర్ జూబ్లీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రసాద్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ భార్గవ్‌తేజ

రైతు సంఘం జెండాను ఆవిష్కరిస్తున్న మృత్యుంజయ

అఖిలభారత కిసాన్ సభ మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్ : అఖిల భారత కిసాన్‌సభ ఆలిండియా మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కర్నూలు మండల కార్యదర్శి మృత్యుంజయుడు రైతులను కోరారు. అఖిల భారత మహాసభలు జయప్రదం కోసం ఊరూరా రైతు సంఘాల జెండాలు ఎగరవేయాలని, ఆలిండియా కమిటీ నిర్ణయం మేరకు కర్నూలు మండలం ఉల్చాల గ్రామంలో రైతు సంఘం గ్రామ అధ్యక్షులు మాధవరెడ్డి అధ్యక్షతన, పతాక ఆవిష్కరణ చేశారు. ముఖ్యఅతిథిగా ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి మృత్యుంజయ పతాకావిష్కరణ చేశారు. వారు మాట్లాడుతూ, అఖిల భారత కిసాన్ సభ ఆల్ ఇండియా మహాసభలు డిసెంబర్ 13 నుండి 16వ తేదీ వరకు కేరళలోని త్రిసూర్‌లో జరుగుతున్నాయన్నారు. రైతు సంఘం ఉల్చాల గ్రామ కార్యదర్శి ఇస్మాయిల్, ఉపాధ్యక్షులు వెంకటయ్య, దుబ్బన్న, కమిటీ నాయకులు శివన్న, లక్ష్మన్న నాగన్న, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా మండల నాయకులు అంజి, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ప్రకాష్, రైతులు పాల్గొన్నారు.

మూడు రాజధానుల కోసం కోడుమూరులో ప్రదర్శన

ప్రజాశక్తి-కోడుమూరు / సి.బెళగల్

మూడు రాజధానులు కావాలని, పరిపాలన వికేంద్రీ కరణకు మద్దతుగా కోడు మూరులో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. నియోజక వర్గం లోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాలల్లో పెద్ద ఎత్తున సభలు, ర్యాలీలు జరిగాయి. కర్నూలు మండలంలో బి.తాండ్రపాడు గ్రామంలో వైసిపి కార్యకర్తలు ఒక రాజధాని వద్దు, మూడు రాజధానులు కావాలంటూ నినదించారు. శ్రీ బాగ్ ఒడంబడిక మేరకు రాయలసీమలో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని నినదించారు. కోడుమూరు పట్టణంలో భారీ ర్యాలీ చేశారు. కొత్తబస్టాండ్ దగ్గర అంబేత్కర్ సర్కిల్‌లో మానవ హారం నిర్వహించారు. కర్నూలులో న్యాయరాజధాని కావాలంటూ గూడూరులో ర్యాలీ జరిగింది. సి. బెళగల్‌లో కూడా ప్రదర్శన చేశారు. ఎంపిపి బొంతల మునెప్ప, జడ్‌పిటిసి గిరిజోన్, సర్పంచి పాండురంగన్న తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరులో ప్రదర్శన

ప్రజల కోసం పని చేయండి

- వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలని, లేకపోతే వెళ్లిపోవాలని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని అగసలదిన్నె గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఎలా అందుతున్నాయో ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డు సమస్య ఉన్నదని కూడా పింఛన్లు అందడం లేదని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించి వివరాలు, వాలంటీర్లపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఒకరిపై ఒకరు చెప్పడం కాదు పని చేసి చూపించాలని, లేకపోతే వెళ్లిపోవాలని హెచ్చరించారు. ఇలాంటివి పునరావృతమైతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ఏ సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకు రావాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డికి, దేశాయి ప్రహ్లాదాచారిని సన్మానించారు. మండల నాయకులు అత్రి గౌడ్, నాగరాజు గౌడ్, ఏకం రెడ్డి, ఎంపిపి అమ్రేష్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, కోఆప్షన్ సభ్యులు మాబు సాబ్, నాయకులు నారాయణ, బసవరాజ్ గౌడ్, దొడ్డ బసప్ప గౌడ్, రామన్న గౌడ్, చెన్నప్ప, బసవప్రభు, శేషారావు, పాల్ దినకరన్, అవతారం, నాగభూషణం గౌడ్ పాల్గొన్నారు.

పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

అధినేత రాకతోనైనా.. విభేదాలు వీడేనా..?

- బాబు రాకతో కార్యకర్తల్లో ఉత్సాహం

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని నియోజకవర్గంలో టిడిపిలో గ్రూపు రాజకీయాల వల్ల పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆ పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధినేత చంద్రబాబు రాకతోనైనా విభేదాలు వీడతాయని, అందరూ ఒకే తాటిపై నిలిచి కార్యక్రమం నిర్వహిస్తారని భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కూడా గ్రూపులు స్పష్టంగా కనపడేలా ఫ్లెక్సీలు వెలుస్తూనే ఉన్నాయి.

ఆదోని పట్టణంలోని చేకూరి ఫంక్షన్ హాలు నుంచి కొత్తబస్టాండ్ రోడ్డు, పోలీసు కంట్రోల్ రూమ్, తిక్కస్వామి దర్గా, ఆర్ట్స్ కళాశాల రోడ్డు వరకు ఫ్లెక్సీలతో విధులన్నీ పసుపుమయమయ్యాయి. 'మాజీ ఎమ్మెల్యే మీనాక్షి నాయుడు నాయకత్వం వర్ధిల్లాలి' అంటూ భారీ సంఖ్యలో ఫ్లెక్సీలు నాయకులు, కార్యకర్తలు ఫొటోలతో వేయించారు. తామేమి తక్కువ కాదంటూ మదిరె భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, రావుఫ్, బసాపురం రామస్వామి, ఫక్రుద్దీన్, రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి ఫొటోలతో రోడ్డు వెంబడి ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగానే మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ గ్రూపు కూడా ఫ్లెక్సీలు వేశారు. అధినేత దృష్టిలో పడాలని ఎవరికి వారు పైఎత్తులు వేస్తున్నారు. 'అన్నకు అండగా ఉన్నామ'ని పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న ఉమాపతి నాయుడు కార్యకర్తల సమక్షంలోనే మీనాక్షీ నాయుడుకు జిలేబి మద్దతు ప్రకటించారు. ఉమాపతి నాయుడు రాకతో మరింత బలం చేకూరిందని మీనాక్షీ నాయుడు గ్రూపు భావిస్తోంది. ఇదే ఉత్సాహంతో గ్రామీణ నాయకులు సైతం ఫ్లెక్సీలు వేసి అభిమానాన్ని చాటుకున్నారు. 'బాదుడే... బాదుడే' కార్యక్రమం అనంతరం పత్తికొండ నుంచి బుధవారం రాత్రి చంద్రబాబు నాయుడు ఆదోనికి చేరుకొని చేకూరి ఫంక్షన్ హాలులో బస చేసేందుకు ఏర్పాట్లు చేశారు. తమ నాయకుని ఆధ్వర్యంలోనే కార్యక్రమం కొనసాగుతుందని, మీనాక్షి నాయుడుకే టికెట్ ప్రకటిస్తారని ఆయన గ్రూపు నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. తమకు కూడా అవకాశం కల్పిస్తారని, ఎమ్మెల్యే అభ్యర్థి పోటీకి కావాల్సిన అర్హతలు ఉన్నాయని, ఆ దిశగా ప్రయత్నాలు చేసామని మదిరె భాస్కర్ రెడ్డి గ్రూపు చెబుతోంది. 2004లో పార్టీ తరపున పోటీ చేసి ఓడినా, పార్టీ కార్యక్రమాల్లో ముద్రగ్గా పాల్గొంటూ ఉన్నామని, బీసీ సామాజిక వర్గం, మహిళా కోటా కింద తనకు టికెట్ వస్తుందని గుడిసె కృష్ణమ్మ భావిస్తున్నారు. అధికార పార్టీ నాయకుల తప్పొప్పులను ఎత్తి చూపుతూ అధిష్టానానికి ఎప్పటికప్పుడు సమాచారం ఇస్తున్నానే ఉన్నామన్నారు. దశాబ్ద కాలం అనంతరం ఆదోని పర్యటనకు చంద్రబాబు రావడంతో అదిరిపోయేలా ఏర్పాట్లు చేశారు. ఇదే ఉత్సాహంతో బాబుకు స్వాగతం పలికేందుకు వేర్వేరుగా నాయకులు, కార్యకర్తలు ఒక్కట్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఎవరి బలం వారిదే అంటూ ముందుకు సాగుతున్నారు. నేతలందరినీ ఒకే తాటిపైకి తెచ్చి విభేదాలు తొలగించాలని చూపితే వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో గెలుపే లక్ష్యంగా కృషి చేస్తామని కార్యకర్తలు చెబుతున్నారు. ఆ దిశగా అధినేత చొరవ తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే. ఏదైతేనేమి టిడిపిలో మాత్రం గ్రూపు విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. ఇప్పట్లోనే అధినేత కంట్రోల్ చేస్తే పార్టీకి మంచి జరుగుతుందని, లేదంటే నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ఆదోనిలో వేర్వేరుగా ఏర్పాటు చేసిన టిడిపి నాయకుల ఫ్లెక్సీలు

బాబు పర్యటనకు టిడిపి నాయకులు

చిప్పగిరి : మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పత్తికొండ పర్యటనకు వస్తున్న సందర్భంగా చిప్పగిరి మండలం నుంచి బుధవారం టిడిపి నాయకులు వాహనాల్లో తరలి వెళ్లారు. టిడిపి మాజీ జడ్‌పిటిసి మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు గుమ్మనూరు అంపయ్య, కుందనగుర్తి సర్పంచి కొండా పురుషోత్తం, బంటనహాల్ సురేష్, మేకల రామాంజిని, సంగాల మాజీ ఎంపిటిసి భాస్కర్ తరలి వెళ్లారు.

మహారాజ శ్రీ కర్నూలు ఒకటవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S. No.887/2020

V. ప్రభాకర్. ...వాది

-Vs-

వల్లూరు క్రిష్ణ వగైరా. ...ప్రతివాదులు

3వ ప్రతివాదికి దావా సమన్సు

3. A.మురళీక్రిష్ణమూర్తి రావు తండ్రి A.సత్యనారాయణ రావు, పవర్ ఆఫ్ అటర్నరీ ఏజంట్ ఆఫ్ M. మద్దమ్మ భర్త M.బంగన్న మరియు M.సుబ్బన్న తండ్రి M.బంగన్న, పసుపుల గ్రామం, కర్నూలు (మం), కర్నూలు జిల్లా, ప్రస్తుతం. ఇంటి నెం. 18/78K, B క్యాంప్ కర్నూలు.

పై నంబరు దావా లో వాది 2వ ప్రతివాది పేర 1వ ప్రతివాది 19-6-2020 వ తేదిన వ్రాయించి ఇచ్చిన విక్రయదస్తావేజు చెల్లదని 2,1వ ప్రతివాది గానీ అతని తరపున మనుషులు గానీ ప్లాటు నెం. 73 లో జరిపిన కట్టడములు చట్టరిత్యాకాదని వాది యొక్క హక్కును భంగపరచకుండ వాది అనుభవించు లాగున పర్మినెంట్ ఇంజంక్షన్ ఉత్తర్వు ఇప్పించమని మరియు 1వ ప్రతవాది షెడ్యూలు దాఖళ ఆస్తిపైన మాండెటరీ ఇంజంక్షన్ ఇస్తూ సదరు షేడ్యూలు లో చట్టరిత్యా జరిపిన కట్టడుములు తోలిగించమని మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని దావా దాఖలు చేసినాడు. ఇందుపైన 3వ ప్రతివాది అయిన నీకు అక్షేపణలు వున్న యెడల 8-12-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు:

కర్నూలు జిల్లా,కల్లూరు సబ్ - రిజిస్ట్రేషన్ జిల్లా, కర్నూలు (మం) పసుపుల గ్రామం లోని సర్వే నెం. 305/A లో భాగం ప్లాటు నెం.73
తూర్పు. 20 అడుగుల రస్తా , పడమర. ప్లాటు నెం.72
ఉత్తరం. 20 అడుగుల రస్తా , ధక్షిణం. ప్లాటు నెం.74

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 8-12-2022

కాటం. శ్రీనివాస రెడ్డి,
వాది పరం న్యాయవాది, కర్నూలు.

ప్లాస్టిక్ వాడకం నిషేధం

- మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

ప్లాస్టిక్ విక్రయాలు, వాడకం నిషేధమని, నిబంధన అతిక్రమిస్తే కేసు నమోదు చేస్తామని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం ఆదోనిలోని 34వ వార్డు విక్టోరియా పేట్ వసంత అపార్ట్‌మెంట్స్‌లో ఉన్న గోడౌన్‌లో ప్లాస్టిక్ వాడకంపై దాడులు నిర్వహించారు. గోడౌన్‌లో నిల్వ ఉంచిన రెండు టన్నుల దాకా ప్లాస్టిక్‌ను సీజ్ చేసి జరిమానా విధించారు. ప్లాస్టిక్ దాడులతో పలుచోట్ల దుకాణాలు మూసివేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ విక్రయం చేస్తున్నారని సమాచారం ఉందన్నారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు హరినాథ్, శ్రీనివాసులు ఉన్నారు.

స్వాధీనం చేసుకున్న ప్లాస్టిక్ సామగ్రితో కమిషనర్

విఆర్‌ఎలు సాధించుకున్న

జిఒల తొలగింపు బాధాకరం

- విఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షులు అంజి

ప్రజాశక్తి - నందవరం

ముఖ్యమంత్రి జగన్ పాలనలో విఆర్‌ఎలకు అన్యాయం జరిగిందని, విఆర్‌ఎలు పోరాడి సాధించుకున్న జిఒలను తొలగించడం బాధాకరమని నాయకులు పేర్కొన్నారు. బుధవారం పాత తహశీల్దార్ కార్యాలయంలో విఆర్‌ఎల సంఘం సమావేశం నిర్వహించారు. విఆర్‌ఎల సంఘం నాయకులు కోదండ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా విఆర్‌ఎల సంఘం జిల్లా అధ్యక్షులు అంజి, సిఐటియు జిల్లా నాయకులు రాముడు మాట్లాడారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకులుగా ఉన్నప్పుడు ప్రభుత్వం ఏర్పడిన వారంలోపే విఆర్‌ఎలకు వారసత్వం, రూ.26 వేల జీతం పెంచుతామని హామీఇచ్చారని తెలిపారు. టిఎ, డిఎ పెంచుతామని, పేస్కేల్ ఇస్తామని తెలిపారని అన్నారు. హామీలను నెరవేర్చకపోగా ఉన్న జిఒలను తొలగిస్తున్నారని తెలిపారు. ఒక్కో విఆర్‌ఎతో రూ.24 వేలు రికవరీ చేయడం బాధాకరమని చెప్పారు. జగన్‌మోహన్ రెడ్డికి ఓటు వేసి మోసపోయామని తెలిపారు. జిఒలను పునరుద్ధంచకపోతే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఆదోని డివిజన్ అధ్యక్షులు రాజు, డివిజన్ నాయకులు శాంతిరాజు, మండల నాయకులు బజారప్ప, లక్ష్మన్న, తిమ్మప్ప, మునిస్వామి, బేబీ, లింగన్న, శాంత్ రాజు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాయకులు

బాబు పర్యటన జయప్రదం చేయండి

- టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాలో చేపడుతున్న పర్యటనను జయప్రదం చేయాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి కోరారు. బుధవారం కౌతాళంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంత్రాలయం నియోజకవర్గం నుంచి 100 వాహనాల్లో కార్యకర్తలు తరలి వస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై మోపుతున్న భారాన్ని వివరించి మోసపోతున్న ప్రజల్లో చైతన్యం నింపేందుకు పర్యటన చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, వైసిపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. టిడిపి అధికారంలో వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి మండల నాయకులు చెన్న బసప్ప, వెంకటపతి రాజు, కురుగోడు, రాజానందు, బుడదొడ్డి, శివప్ప గౌడ్, బసవరాజు, మంజునాథ్, సాల్మన్ రాజు, రాజాబాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి

మారకపోతే ఎలా అమ్మ..?

- మహిళలతో పంచాయతీ కార్యదర్శి బాలన్న

మహిళలకు నోటీసులు అందజేస్తున్న బాలన్న

ప్రజాశక్తి - చిప్పగిరి

మనతో పాటు పిల్లల ఆరోగ్యాలు బాగా ఉండాలంటే ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తెలిసి కూడా ఇంటి ముందు రహదారుల్లో బట్టలు ఉతికితే ఎలా అని పంచాయతీ కార్యదర్శి బాలన్న మహిళలకు హెచ్చరించి నోటీసులు అందజేశారు. బుధవారం ఆయన మాట్లాడారు. ప్రతి ఇంట్లోనూ చదువుకున్న మహిళలు ఉన్నా ఇంటి ముందే రోజూ మురుగునీరు, వేస్ట్ నీరు చల్లి రహదారుల్లో దోమలు వ్యాప్తి చెంది అంటూ వ్యాధులకు కారుకులవుతున్నారని తెలిపారు. సచివాలయ సిబ్బంది వచ్చి అవగాహన కల్పించినా మారకపోతే ఎలా అమ్మ అని ప్రశ్నించారు. ప్రభుత్వం పదేపదే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని తడి, పొడి చెత్తను పంచాయతీ కార్మికుల తోపుడు బండ్లలో వేయించే ఏర్పాటు చేసిందన్నారు. ఇంత చేసినా నిర్లక్ష్యం చేయడం మంచిది కాదని మహిళలకు హెచ్చరించారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎస్‌ఎఫ్‌ఐ 46వ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప, జిల్లా కమిటీ సభ్యులు అజిత్, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రాము, విజయ్ కోరారు. బుధవారం పట్టణంలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో జాతీయ నూతన విద్యా విధానం, మహిళా సాధికారిత గురించి, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల గురించి విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు ప్రమోద్ పాల్గొన్నారు.

అధికార వికేంద్రీకరణతోనే అభివృద్ధి

- వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

అధికార వికేంద్రీకరణతోనే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయని భావించి ముందుచూపుతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మూడు రాజధానుల ప్రతిపాదనలు తెచ్చారని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. ముక్తకంఠంతో మద్దతు ఇచ్చి రాష్ట్రాభివృద్ధికి సహకరిద్దామని కోరారు. బుధవారం స్థానిక రాఘవేంద్ర సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి, వైఎస్ఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అధికార వికేంద్రీకరణలో భాగంగా కర్నూలును న్యాయ రాజధానిగా ఉండడం వల్ల అనేక ప్రభుత్వ కార్యాలయాలు వస్తాయని తెలిపారు. జిల్లా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. చంద్రబాబు నాయుడు కేవలం ఒకే కుల అభివృద్ధి కోసమే అమరావతిని ఏకైక రాజధానిగా ఉండాలని రైతుల పాదయాత్ర పేరుతో మోసం చేస్తున్నారని విమర్శించారు. అమరావతి అభివృద్ధిని ఎవరూ అడ్డుకోరని, కేవలం రాజకీయ మనుగడ కోసమే అటు చంద్రబాబు, ఇటు పవన్ కల్యాణ్ విమర్శలు చేస్తున్నారని తెలిపారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా మూడు రాజధానులు సాధిస్తామన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళిక

రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం నాడు ప్రణాళికను సిద్ధం చేశారని, దాని ప్రకారమే ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి మూడు రాజధానుల ఏర్పాటుకు కృషి చేస్తున్నారని జెఎసి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. 'ఒక రాజధాని వద్దు... మూడు రాజధానులు ముద్దు...' అంటూ రాఘవేంద్ర సర్కిల్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటుతో అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. విద్యావంతులు, అన్ని వర్గాల ప్రజలు మూడు రాజధానుల ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని కోరారు. వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కంపాడు పురుషోత్తం రెడ్డి, మంత్రాలయం, కోసిగి, పెద్దకడబూరు మండలాల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, మురళీ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ఐరన్‌గల్లు శ్రీనివాస్ రెడ్డి, మాధవరం రామకృష్ణారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రవిచంద్రా రెడ్డి, విజయీంద్ర రెడ్డి, రవీంద్ర రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి వైస్ ఎంపిపి పులికుక్క రాఘవేంద్ర, ఉప సర్పంచి హోటల్ పరమేష్ స్వామి, ఎంపిటిసి జి.వెంకటేష్, మాజీ ఉప సర్పంచి గోర్కల్ కృష్ణస్వామి, నాయకులు జనార్ధన్ రెడ్డి, శివకుమార్, మల్లికార్జున పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : ఆదోని

E.P.No. 115/2019 IN O.S.No.260/2018

Between:
హెచ్. శివశంకర్ రెడ్డి, S/o లేట్ హెచ్. విరుపాక్ష రెడ్డి, R/o D.No.5/56, పెద్ద హరివాణం గ్రామం, ఆదోని మండలం, కర్నూలు జిల్లా. ...డిక్రీ హెూల్డర్.

V/s

యడవల్లి గోవర్ధన, S/o యడవల్లి బసప్పు,
R/o D.No.1-7, యడవల్లి గ్రామం,
సంతేకూడ్లూరు పోస్ట్, ఆదోని మండలం,
కర్నూలు జిల్లా. ...జడ్జిమెంట్ డెబర్

బహిరంగ కోర్టు వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడమేమనగా పై తెలిపిన డిక్రీ హెూల్డర్ (హెచ్. శివశంకర్ రెడ్డి, S/o లేట్ హెచ్, విరుపాక్ష రెడ్డి) డిక్రీ బాపతు E.P. అమౌంట్ బాకీ వసూలు నిమిత్తం జడ్జిమెంట్ డెబ్టర్ యడవల్లి గోవర్ధన S/o యడవల్లి బసప్ప, R/o D.No.1-7, యడపల్లి గ్రామం, సంతేకూడూరు పోస్ట్, ఆదోని మండలం, కర్నూలు జిల్లా గారికి చెందిన క్రింద కనపరచిన E.P. షెడ్యూలు దాఖల పాలమును పై కోర్టు వారు తేది:05-12-2022 ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోపల పై కోర్టు నందు బహిరంగ వేలం వేయుదురు. కొనదలచిన వారు పై బహిరంగ వేలంలో పాల్గొన వచ్చును. వివరాలకు కోర్టు రికార్డును గాని లేక డిక్రీ హెూల్డర్ వకీలును సంప్రదించవచ్చును.

షెడ్యూలు

Land situated in Pedda Harivanam Village in Adoni Mandal, within the Sub-Regn. Dist. of Adoni and Regn. Dist. of Kurnool is as follows:- Sy.No.498 to an extent of Ac.2.50cents

Boundaries:-
East : Land of Yadavalli Vishnappa, S/o Lasumanna
West : Land of H. Ramachandra Reddy, S/o Krista Reddy
North : Land of H. Ramachandra Reddy, S/o Krista Reddy
South : Land of Adoni Eranna, S/o Ramachandrappa (land ceiling land)

D.Hr. Value : Rs.1,00,000/-
Amins Value : Rs.2,00,000/-
Encumbrance: NIL

//కోర్టు వారి ఆర్డరు మేరకు//

వేలం తేది: 05-12-2022

శ్రీ వై. రామిరెడ్డి,
డిక్రీహెూల్డర్ తరపు అడ్వకేట్,
ఆదోని -518301.
సెల్ నెం. 9440554493

'నిర్మాణాలను త్వరగా పూర్తి చేయండి'

పెద్దకడబూరు : పాఠశాలలో నాడు-నేడు పథకం కింద నిర్మించే తరగతి అదనపు గదుల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు ఆదేశించారు. బుధవారం జడ్‌పి పాఠశాలలో నాడు-నేడు కింద అదనపు గదుల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నిర్మాణాల్లో నాణ్యత ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎంపిడిఒ వెంకటరమణప్ప,

విత్తన ధ్రువీకరణ తప్పనిసరి

- ఎడిఎ సునీత

ప్రజాశక్తి-ఆలూరు

పొలంబడిలో ఉన్న రైతులందరికీ విత్తన ధ్రువీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలని ఆలూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత, డిఆర్‌సి ఎఒ నాగ సరోజ, విత్తన ధ్రువీకరణ అధికారి ప్రతాప్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సబ్ డివిజన్‌లోని విఎఎ, విహెచ్ఎ, ఎంపిఇఒలకు పొలంబడి, తోటబడి, గుడ్ అగ్రిగామి ప్రాక్టీస్, విత్తన ధ్రువీకరణపై ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎడిఎ మాట్లాడారు. పిఎం కిసాన్, ఎన్ పిసిఐ లింక్ చేసుకోవాల్సిన డివిజన్‌లోని రైతుల జాబితాను రైతుభరోసా కేంద్రాల్లో తప్పనిసరిగా అతికించి రైతులకు తెలియజేయాలని అన్నారు. వివిధ వ్యవసాయ శాఖల్లో రైతు భరోసా, పిఎం కిసాన్ గురించి తెలిపారు. 5 మండలాల వ్యవసాయ అధికారులు వెంకటేష్ గౌడ్, నరేంద్ర కుమార్, శివశంకర్, మునెమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎడిఎ సునీత

టిడిపితోనే ముస్లిం, మైనార్టీలు అభివృద్ధి

- టిడిపి ముస్లిం, మైనార్టీ నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్రంలో టిడిపి హయాంలోనే ముస్లిం, మైనార్టీలు అభివృద్ధి చెందారని టిడిపి మైనార్టీ సెల్ కర్నూలు పార్లమెంట్ అధ్యక్షులు అప్సర్ బాష, రాష్ట్ర ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్ తెలిపారు. బుధవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముస్లిం, మైనార్టీల కోసం చంద్రబాబు అమలు చేసిన పథకాలు ఎనలేనివని కొనియాడారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ముస్లిం, మైనార్టీల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి పంపిణీ చేశారన్నారు. గురువారం ఆదోని పట్టణంలో చంద్రబాబు నాయుడు పర్యటిస్తారని తెలిపారు. చేకూరి ఫంక్షన్ హాలు నుంచి కొత్త బస్టాండ్ మీదుగా కంట్రోల్ రూమ్ వద్ద బహిరంగ సభ, అనంతరం రోడ్ షో ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో ముస్లిం, మైనార్టీలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే మరోసారి చంద్రన్న అధికారంలోకి రావాలని కోరారు. టిడిపి మైనారిటీ నాయకులు రాయచూర్ ఇంతియాజ్ రెడ్డి, దారోగ అరిఫ్ బాషా ఉన్నారు.

బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

- బాలల హక్కుల పరిరక్షణపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు రూరల్

బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలని బాలల హక్కుల పరిరక్షణ విభాగం జిల్లా కమిటీ కోఆర్డినేటర్ శ్రీనివాస్, శ్రీలక్ష్మి, దీపారాణి తెలిపారు. జాతీయ బాలల హక్కుల పరిరక్షణ వారోత్సవాల సందర్భంగా బుధవారం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించారు. విద్యార్థినులకు బాలల హక్కుల పరిరక్షణ, రక్త పీడితకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులకు గుడ్డు, చిక్కి, విద్యను ఎలా బోధిస్తున్నారనే విషయాలపై ఆరా తీశారు. పాఠశాల ప్రిన్సిపల్ కవిత పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కోఆర్డినేటర్ శ్రీనివాస్

గ్రామాలు ఖాళీ...

- వలస నివారణ చర్యలు ఎక్కడ.?
- పొట్ట నింపుకోవడానికి వలసలు

ప్రజాశక్తి - హోళగుంద

వలసలతో పశ్చిమ ప్రాంత గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. వలస నివారణ చర్యలు ఎక్కడా కనిపించడం లేదు. డబ్బు సంపాదించడానికి కాదని, పొట్ట పోసుకోవడానికి వలస వెళ్తున్నామని రైతులు, కూలీలు పేర్కొంటున్నారు. గత ఆదివారం హోళగుంద ఎస్సీ కాలనీకి చెందిన దాదాపు 40 కుటుంబాలు మినీ బొలెరో వాహనంలో గుంటూరుకు బయల్దేరాయి. ఈ ఏడాది పదెకరాల పొలం ఉన్న రైతు కుటుంబాలు కూడా వలసబాట పట్టడం గమనార్హం.

ప్రస్తుతం గ్రామాల్లో అతివృష్టి, అనావృష్టి కారణంగా చేతికొచ్చిన పంటలన్నీ నాశనమయ్యాయి. రైతులు పెట్టుబడి కోసం ఫర్టిలైజర్ షాపుల్లో, ప్రయివేట్ వ్యక్తుల దగ్గర అప్పులు చేశారు. అప్పుల సంగతి అలా ఉంచితే చేతినిండా పని లేకపోవడం, పూట గడవడం కష్టంగా మారింది. గుంటూరు, బెంగళూరు తదితర ప్రాంతాల్లో రోజుకు రూ.500 నుంచి రూ.600 వరకు కూలి వస్తుంది. పొట్ట పోసుకోవడమే కాకుండా చిన్న, చిన్న అప్పులు సైతం తీర్చుకోవడానికి వీలవుతుందని, వలస వెళ్లడానికి నిర్ణయించుకున్నట్లు రైతులు, కూలీలు పేర్కొన్నారు.

పొట్ట పోసుకోవడానికి వలస

సంపాదించడానికి కాదని, పొట్ట పోసుకోవడానికి వలస వెళ్తున్నామని వలస కూలీలు పేర్కొనడం బాధాకరం. ప్రస్తుతం గ్రామాల్లో కొంతవరకు కూలి పనులు ఉన్నా, కొందరికి పని దొరికినా, అందరికీ పని దొరకడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతేడాది ఏదో ఒక సమస్యతో సతమతమవుతున్నాం. రైతుల పంట పొలాలు అధిక వర్షాల కారణంగా పూర్తిగా దెబ్బ తిన్నాయి. తమకు ఎకడ పనులు దొరుకుతాయని కూలీలు వాపోయారు.

'ఉపాధి'తో కడుపు నిండుతుందన్న భరోసా లేదు

ప్రభుత్వ అధికారులు హడావిడి చేసి ఉపాధి పనులు కల్పించినా ఉపాధి పనుల వల్ల తమ కుటుంబాల కడుపులు నిండుతాయన్న భరోసా లేదని వలస కూలీలు, రైతులు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ చట్టం ద్వారా పనులు కల్పించినా ఒక్కొక్కరికి కూలి రూ.200 మించి పడదని, సరైన సమయానికి కూడా కూలి డబ్బులు రావని చెబుతున్నారు. నెలల తరబడి కూలి కోసం వేచి చూడాల్సిన పరిస్థితి ప్రతేడాది చూస్తున్నామని వాపోతున్నారు. వలస వెళ్లిన దగ్గర ఒక్కొక్కరు రూ.500 నుంచి రూ.600

వలస వెళ్తున్న కూలీలు, రైతులు (ఫైల్)

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, ADONI.
E.P. 27/2020 IN O.S. 399/2018

BETWEEN: -
C.Narasanna. ...Decree Holder

Vs

B.Suryanarayana Reddy. ...Judgment Debtor

Notice to Judgment Debtor-

B.Suryanarayana Reddy.
S/o B.Hanumantha Reddy.
Lecturer, H.No. 2/268/A,
Thirumala Nagar, Adoni.

Whereas the above named Decree Holder filed an E.P. for recovery of E.P. amount by way of sale of attached property and the same is posted for your appearance on 05-12-2022.You are hereby directed to appear in person or through your Advocate on 05-12-2022 at 10.30 a.m. before the above said Court and answer the said claim. Failing which the matter will be decided in your absence.

G.C.RANGANNA,
G.RAJESH,
Advocates for Decree Holder

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, ADONI
M.O.P. 120/2019

Between: -
Boya Vadde Eramma alias Shanthi. ...Petitioner

Vs

Vadde Sagar. ...Respondant

Notice to Respondant -

Vadde Sagar Mason,
S/o Vadde Yellappa,
R/o H.No.6-376-B,
Behind Thayamma Temple,
Kurnool Bypass Road,
Yemmiganur

Whereas the above named Petitioner filed Petition for Divorce against you and the petition is posted for your appearance on 23-11-2022.You are hereby directed to appear in person or through your Advocate on23-11-2022 at 10.30 a.m. before the above said Court to answer the said claim. Failing which the matter will be decided in your absence

G.C.RANGANNA,
G.RAJESH,
Advocates for Petitioner.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P No.142/2019 in O.S. No.249/2010

C.N.S రెడ్డి పోతివారసులు
B. వెంకట లక్ష్మీ వగైరా. ...D.Hrs

-Vs-

G. వెంకట శివారెడ్డి వగైరా. ...J.Drs

1వ J.Dr కు ఆర్డర్ 21 Rule 54 (1) C.P.C ప్రకారం నోటీసులు

1.G. వెంకట శివారెడ్డి తండ్రి పక్కీర్ రెడ్డి, వ్యాపారం, R/o ప్లాట్ నెం.101 జయా రెసిడెన్సీ, కృష్ణా నగర్, కర్నూలు (old Address D.No.80/92-A3), అబ్బాస్ నగర్, కర్నూలు.

పై నంబరు E.P లో D.Hrs తమ E.P మొత్తము రాబట్టుకొనుటకు తాలుకు షెడ్యూలు దాఖళ ఆస్తిని జప్తి కోరినారు. ఇందుపైన 1వ J.Dr అయిన నీకు అక్షేపణలు వున్న యెడల 28-11-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు:

కర్నూలు జిల్లా,కల్లూరు సబ్ - రిజిస్ట్రేషన్ జిల్లా, ఉల్లిందకొండ గ్రామం లోని సర్వే నెం. 88, యక 3.00 సెంట్ల (1.2150 హెక్టార్లు) గండలోని చేను.
తూర్పు. గొల్ల యల్లమ్మ భూమి, పడమర. కొంగనపాడు పొలిమేర.
ఉత్తరం. పాములేటి గోరంట్ల భూమి, ధక్షిణం. గొల్ల యర్రప్ప భూమి

D.Hr **మదింపు : రూ. 1,50,000/- లు.**

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 28-11-2022

B. **నాగలక్ష్మీ రెడ్డి,**
D.Hr పరం న్యాయవాది,
కర్నూలు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE COURT : ADONI
O.S.NO.193/2016

Between:
1.P.Syam Kiran S/o Late P.Swathanra Rao, Hindu aged about 33 yers
2. Kuruna Kumari D/o P.Swathantra Rao, Hindu, aged about 40 yers,
3. P.Prasanthi D/o P.Swathantra Rao, Hidnu aged about 35 yers
4.P.Syamsundar S/o Late P.Swathantra Rao,
...Petitioners/Plaintiff

Vs

1. The Excutive Engineer (Housing) A.P. Husing Boord Kurnool.
2. The Commissioner A.P. Housing Board, 1st floor, Gruhakalpa M.G.Road, A.P, Hydrabad. Sanjeevamma died by Legal heirs Snaha Prabha Died by Legal heirs
3.R.Vijaya Kumar S/o R.Jayaraju, Hindu, aged aoout 45 yers, S.C.Colony, R/o Gargeyapuram (V), Kurnool (M), Kurnool Dist.
4.R.Latha Joshan D/o Vijaya Kumar Hindu, aged about 47 yers, Sc Colony, R/o Gargeyapuram (V), Kurnool (M), Kurnool Dist.
5.R.Chitti Babu S/o Jayaraju Hindu, aged about 40 years Sc Colony R/o Gangeyapuram (V), Kurnool (M), Kurnool (Dist)
6.P.Swarna Kumari W/o John Babu, Hindu, Aged about 62 yers, H.No. 49-8-2495, C.Camp, Kurnool Town, Kurnool Dist.
7.P.Syam Jaya kumari w/o Shantha Raju, Hindu, aged about, 64 yers , Ulchala Raod, Behind Amilio Hospital, Third Line, Kurnool.
...Respondants/Defendants

ప్రకటన

ఇందు మూలముగా తెలియజేయడం ఏమనగా నా యొక్క క్లైయింట్స్ వాది/పిటిషినర్ అయిన మేము ఆదవాని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు O.S.No.193/2016 కేసు వేసినారు. ప్రతివాది అయిన No.3 R.Vijaya kumar S/o R.Jayraju గారు పై కోర్టు నందు మీరు హాజరుకై 30-11-2022 తేది ఉదయం 10.30 గంటలకు మీరు గాని మీ వకీలు గాని హాజరు కావలెను. అట్లు హాజరు కాని యెడల వాయిదా రోజు పైన తెలిపిన కేసు పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడం అయినది.

(కోర్టు యొక్క ఉత్తర్వులు ప్రకారము)

టి.మల్లేష్,
టి.వీరస్వామి,
అడ్వకేట్స్,
ఆదోని/ఎమ్మిగనూరు.

BOI
బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆదోని బ్రాంచ్ : రాయల్ ఫంక్షన్ హాల్ ఎదురుగా , పోలీస్ కంట్రోల్ రూమ్ దగ్గర, ఎమ్మిగనూర్ సర్కిల్-518301

డిమాండ్ నోటీసు (సంక్షిప్త)

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002) సెక్షన్ 13(2) కింద నోటీసు) రుణగ్రహీత(లు) మరియు తనఖా పెట్టేవారి పేరు & చిరునామా : 1) Mr. కమ్మ రఘునాథ్, D.నం.1-86,104 బసాపురం (గ్రా) ఆదోని (మం), కర్నూలు జిల్లా-518301 2) శ్రీ.కమ్మ గోనె కృష్ణప్ప, డి.నెం.1-86,104 బసాపురం (గ్రా) ఆదోని (మం), కర్నూలు జిల్లా- 518301
హామీదారు పేరు & చిరునామా: 1) మిస్టర్ ఎనుగుల అడివేష్, (గ్యారంటర్) డి.నెం.1-1,104 బసాపురం (గ్రా), ఆదోని (మం), కర్నూలు జిల్లా-518301.
సౌకర్యం యొక్క స్వభావం: హౌసింగ్ లోన్, మంజూరు చేయబడిన పరిమితి :రూ.5,00,000/-
బకాయిలు రూ.4,35,908.92 + వడ్డీ 30-08-2022,
బ్యాంక్ మంజూరు చేసిన పైన పేర్కొన్న క్రెడిట్ సౌకర్యాలు క్రింది వాటి ద్వారా సురక్షితం ఆస్తులు/సెక్యూరిటీలు (బ్యాంకు వసూలు చేసిన ఆస్తులు/ ఆస్తుల వివరాలు) :-
ఆస్తి వివరాలు: Sy.No.19, D.No.1-86, OC కాలనీ, 104 బసాపురం (గ్రా) ఆదోని (మం), కర్నూలు జిల్లా, మరియు ఆంధ్రప్రదేశ్‌లో 387.20 Sq.Yds విస్తీర్ణంలో ఉన్న నివాస స్థిరాస్తి. -518301 శ్రీ కమ్మ గొనె కృష్ణప్ప పేరిట. ఆస్తి సరిహద్దు: తూర్పు: స్థలం కొలిచే ఎసి.0.13 సెంట్లు మిస్టర్ కమ్మ రాజన్నకు చెందినది మిస్టర్ కె.వెంకటేష్‌కు విక్రయించబడింది, పశ్చిమం : ఎసి.0.11 సెంట్ల స్థలం మిస్టర్ కె.సత్యనారాయణకు చెందినది, ఉత్తరం: రాస్తా, దక్షిణం: భూమి మిస్టర్‌కు చెందినది తలారి మునెప్ప మరియు Mr. పెద్ద రంగన్న

పైన పేర్కొన్న రుణగ్రహీతలు/గ్యారంటర్లు/తాకట్టుదారులు బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆదోని బ్రాంచ్ నుండి లోన్/క్రెడిట్ సౌకర్యాలను పొందారు. సంబంధిత రుణగ్రహీతలు/గ్యారంటర్లు/మార్ట్‌గేగర్ల పేర్లకు వ్యతిరేకంగా పేర్కొన్న విధంగా ఆస్తి మరియు ఆస్తిని తనఖాగా ఉంచడం ద్వారా పేర్కొన్న రుణాలు సురక్షితం చేయబడ్డాయి. రుణగ్రహీతలు/గ్యారంటర్లు/మార్ట్‌గేగర్లు మంజూరు యొక్క నిబంధనలు మరియు షరతులకు కట్టుబడి ఉండటంలో విఫలమైనందున, ఖాతా సక్రమంగా లేదు మరియు RBIల మార్గదర్శకాల ప్రకారం 30-08-2022న క్రమము తప్పినదిగా మరియు నీరార్థక ఖాతా (NPA) గా వర్గీకరించబడింది. మీరు తాకట్టు పెట్టిన పై సెక్యూరిటీలను అమలు చేయాలని బ్యాంక్ భావిస్తోంది మరియు 18-10-2022 తేదీన రెజిడ్ కింద డిమాండ్ నోటీసు జారీ చేసింది. రుణగ్రహీత అందుబాటులో లేనందున నోటీసు బట్వాడా చేయబడలేదు. అందుకే ఈ ప్రచురణ విడుదలైంది. ఇందుమూలంగా, రుణగ్రహీతలు / హామీదారులు/ తనఖాదారులు పైన పేర్కొన్న మొత్తాన్ని కాంట్రాక్ట్ వడ్డీ రేటుతో చెల్లించవలసి ఉంటుంది. ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు ఖర్చులు, ఛార్జీలు మొదలైనవి, లేని పక్షంలో కింద సంతకం చేసిన వారు బ్యాంక్ బకాయిలను గ్రహించడానికి పేర్కొన్న చట్టం ప్రకారం చర్య తీసుకోవలసి ఉంటుంది.

తేదీ: 16-11-2022 స్థలం: ఆదోని

S/d- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ ఇండియా

శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి

- రౌడీ మూకలపై పిడి యాక్ట్ అమలు
- పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రత్యేక చర్యలు
- జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి వెల్లడి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లాలో శాంతిభద్రతలపై ప్రత్యేక దృష్టి సారించామని జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయనను కలిసిన ప్రజాశక్తి ప్రతినిధి బృందంతో పలు అంశాలపై మాట్లాడారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రత్యేక నిఘా పెట్టామని చెప్పారు. ఇప్పటికే ఆయా పోలీస్ స్టేషన్ల పోలీస్ అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు జరగకుండా, వాటి నివారణకు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ఇటీవలనే రోడ్డు సేఫ్టీ సమావేశాలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్‌ను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన 21 మందిపై కేసులు కూడా నమోదు చేశామని, 8 వాహనాలను కూడా సీజ్ చేశామన్నారు. ప్రతి పాయింట్ వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని, ఇష్టానుసారంగా వాహనాలు డ్రైవ్ చేసిన వారిపై చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నంద్యాల పట్టణంలో రద్దీగా ఉన్న ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు వన్ వే అమలు చేస్తున్నామన్నారు. పట్టణంలో నేరాల సంఖ్యను తగ్గించేందుకు పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. పట్టణంలో రౌడీయిజం చెలయిస్తే సహించేది లేదని, పిడి యాక్టు అమలు చేస్తామన్నారు. పోలీస్ స్పందనలో భూ తగాదాలు, ఇతరుల చేతిలో మోసపోయామని, లోన్ యాప్‌ల వల్ల ఇబ్బంది కలుగుతుందని సైబర్ క్రైమ్ వంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మహిళా పోలీసులు, పోలీసు సిబ్బంది ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిస్తున్నారన్నారు. ముఖ్యంగా కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసులు, పోక్సో ఐడి వంటి కేసులను కంట్రోల్ చేశామని ఎస్‌పి వెల్లడించారు.

మాట్లాడుతున్న జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

రైతు సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ.రాజశేఖర్

ప్రజాశక్తి - ఆత్మకూర్

రైతుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలం అయ్యాయని ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏ .రాజశేఖర్ విమర్శించారు. అఖిల భారత కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం మండలంలోని కరివేన గ్రామంలో రైతు సంఘం జెండాను రైతు కె.శివన్న ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎ.రాజశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఎం.నరసింహ నాయక్‌లు మాట్లాడారు. రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేసి ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, కొత్తపల్లి మండలాలలో 45 వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు ఎత్తిపోతల పథకాలు సాధించినట్లు తెలిపారు. రైతుల పంటలకు గిట్టుబాటు ధరలకు, మార్కెట్ సౌకర్యం కల్పించాలని, అతివృష్టి, అనావృష్టిల సందర్భంగా కల్తీ విత్తనాల వల్ల నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం ఇవ్వాలన్నారు. ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, స్వామినాథన్ కమిషన్ రిపోర్టును ఆధారంగా మద్దతు ధరలు నిర్ణయించాలని చేసిన అనేక పోరాటాల ద్వారా రైతులకు కొంత ఉపశమనం కలిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతు వ్యతిరేక చట్టాలను తెచ్చి అన్యాయం చేస్తున్నాయని అన్నారు. గత సంవత్సరం ఢిల్లీలో రైతులు చేసిన పోరాటాన్ని ఆదర్శంగా తీసుకొని రానున్న కాలంలో గ్రామాలలో రైతులు ఐక్యంగా పోరాడాలన్నారు. సిద్దాపురం చెరువు కింద పంట కాలువలను పూర్తి చేసి ఆయకట్టు భూములన్నింటికీ సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చాకలి వెంకటరమణ, కావేటి వెంకటేశ్వర్లు, ఆచారి, నాగరాజు, ప్రసాదరావు, రాజు, రాముడు, లింగస్వామి తదితర పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్

చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఆళ్లగడ్డ నాయకులు

చంద్రబాబుకు ఘన స్వాగతం

- పర్యటనకు ఆళ్లగడ్డ నుంచి తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

మూడు రోజుల కర్నూలు జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం మధ్యాహ్నం ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్న టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆళ్లగడ్డ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఆళ్లగడ్డ నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వెళ్లాయి. మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, భార్గవ్ రామ్ దంపతులు, టిడిపి తాలూకా యువ నాయకులు భూమా జగద్విఖ్యాత్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి పసల రాము యాదవ్, మాజీ జెడ్పిటిసి సుద్ధపల్లె చాంద్ బాషా, కౌన్సిలర్ హుస్సేన్ భాష, మైనార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆన్సర్ భాష ,నాయకులు శ్రీకాంత్ రెడ్డి, ఆన్సర్ భాష, నారాయణ, రంగనాయకులు, చంద్రశేఖర్ రెడ్డి, అనంత రామ సుబ్బారెడ్డి, చింతకుంట్ల రామశేఖర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, పాపిరెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. భూమా అఖిలప్రియ నేతృత్వంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఘనంగా స్వాగతం పలికారు.

రాయలసీమ ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం

- కర్నూలులో న్యాయ రాజధాని కోసం పోరాటం
- ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రాయలసీమ ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందామని, కర్నూలులో న్యాయ రాజధాని కోసం ప్రతి ఒక్కరు ఉద్యమించాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. మూడు రాజధానుల ఏర్పాటు, పరిపాలన వికేంద్రీకరణకు మద్దతుగా కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని కోరుతూ బుధవారం నంద్యాలలోని గాంధీ చౌక్‌లో జెఎసి ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాక్ భాష, మున్సిపల్ చైర్మన్ షేక్ మాబున్నీసా, ప్రజాసంఘాల, రైతు, విద్యార్థి, యువజన, వ్యాపార వాణిజ్య సంఘాల నాయకులు, పట్టణ ప్రముఖులు, మేధావులు హాజరయ్యారు. ముందుగా గాంధీ విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని వికేంద్రీకరణకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం చేపట్టి నేటికీ 85 సంవత్సరాలు పూర్తి అయిన రోజున రాయలసీమ అభివృద్ధిని కాంక్షిస్తూ కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు. నాడు కర్నూలులో ఉన్న రాజధానిని త్యాగం చేయడంతో రాయలసీమ వాసులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణానికి రాయలసీమ వాసులు భూములను త్యాగం చేశారని తెలిపారు. నాడు జరిగిన అన్యాయాన్ని నేటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అన్ని ప్రాంతాలు అభివృద్ధి సాధించాలంటే వికేంద్రీకరణతోనే సాధ్యమవుతుందని సిఎం జగన్మోహన్ రెడ్డి చారిత్రత్మక నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కర్నూలులో న్యాయ రాజధానిని రాకుండా అడ్డుపడితే ఎవరినీ సహించేది లేదన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కర్నూలులో నే రాజధాని ఏర్పాటు చేయాల్సిందేనని అన్నారు. చంద్రబాబు, ఆయన దత్తపుత్రుడు పవన్ బూటకపు మాటలు మానుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృత రాజ్, ఏపీ ఎస్పిడీసీఎల్ చైర్మన్ శశికళ, బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కల్లూరి రామలింగారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కైపా రాముడు, నవభారత్ స్కూల్ ప్రిన్సిపాల్ హుస్సేన్, ఎంఆర్‌పిఎస్ నాయకులు దండు వీరయ్య, గిరిజన సంఘం నాయకులు రాజు నాయక్ ,రసూల్ ఆజాద్, డాక్టర్ రవికృష్ణ, కళా మురళి, మల్లికార్జున, బంగారు రెడ్డి, సిద్ధం శివరాం, ప్రొబెశ్వరావు, నెరవాటి సత్యనారాయణ, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జెసి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో అభివాదం తెలుపుతున్న నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ప్రజాప్రతినిదులు, ప్రజా సంఘాల నాయకులు

ఆళ్లగడ్డలో వికేంద్రీకరణకు మద్దతుగా భారీ ర్యాలీ

ఆళ్లగడ్డ : శ్రీ బాగ్ వడంబడిక అమలతో పాటు పరిపాలన వికేంద్రీకరణకే (మిగతా 6వ పేజీలో..)

ఈటీవీ క్యాష్ షోలో రుద్రవరం విద్యార్థులు

ఈటీవీ క్యాష్ షోలో పాల్గొన్న శ్రీ సరస్వతి విద్యాసంస్థల నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని శ్రీ సరస్వతి విద్యా సంస్థల విద్యార్థులు హైదరాబాదులోని రామోజీ ఫిలిం సిటీలో నిర్వహించిన ఈటీవీ క్యాష్ షోలో పాల్గొన్నారు. మల్లెమాల ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో సుమ కనకాల యాంకరింగ్‌లో నిర్వహిస్తున్న క్యాష్ షోలో తమ విద్యార్థిశ్రీష విద్యార్థులంతో పాటు ఉపాధ్యాయులు, తాము కూడా పాల్గొనడం సంతోషకరంగా ఉందని విద్యాసంస్థల నిర్వాహకులు డి నరసింహ, సి మల్లికార్జున, జి ప్రసాద్, ఎన్. మాభాష, మాబు హుస్సేన్ తెలిపారు. ఈటీవీలో ఈనెల 19వ తేదీ శనివారం రాత్రి 9:30 నిమిషాలకు క్యాష్ షో ప్రసారమవుతుందని తెలిపారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా

- సర్వేపల్లి రాధాకృష్ణ పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

విద్యానగర్‌లో పార్కు అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని గత ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీ మేరకు సర్వేపల్లి రాధాకృష్ణ పార్కును రూ.40 లక్షలతో సుందరీకరించి మాట నిలబెట్టుకున్నానని నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 24వ వార్డు విద్యానగర్‌లో సుందరీకరించిన సర్వేపల్లి రాధాకృష్ణ పార్కును ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్ పర్సన్ షేక్ మాబున్నీ సాతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చుట్టుపక్కల ప్రజలు, పిల్లలకు పార్కు ఆహ్లాదకరంగా ఉండేలా ఏర్పాటు చేశామన్నారు. లలితా నగర్‌లో కూడా పార్క్‌ను ప్రారంభించామని చెప్పారు. సంజీవ్ నగర్, ఎన్జీవోస్ కాలనీ, చెరువు కట్టపై ఉన్న పార్కులను సుందరీకరుణంలో భాగంగా దశల వారీగా పూర్తి చేస్తామన్నారు. నంద్యాల పట్టణాన్ని సుందరీకరణ చేయడమే ధ్యేయమని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సి రవి చంద్రారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పామ్ షావలి, వార్డ్ కౌన్సిలర్ షహనాజ్, కో ఆప్షన్ సభ్యురాలు శోభారాణి, రాష్ట్ర దృశ్య కళల డైరెక్టర్ సునీత అమృతరాజ్, ఎపిఎస్‌పిడిసిఎల్ చైర్మన్ శశికళరెడ్డి, కౌన్సిలర్లు కృష్ణమోహన్, చంద్రశేఖర్, తమిమ్, మాజీ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, నాయకులు పాల్గొన్నారు.

పార్కును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, చైర్ పర్సన్ తదితరులు

జూపల్లె స్వామిరెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న న్యాయవాదులు

ప్రముఖ న్యాయవాది మృతి

నంద్యాల లీగల్ : నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ న్యాయవాది జూపల్లె స్వామి రెడ్డి అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. బుధవారం స్థానిక కోర్టు ఆవరణలో జూపల్లె స్వామిరెడ్డి చిత్రపటానికి న్యాయవాదులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

నివాళ్లులర్పించిన ఎమ్మెల్యే

నంద్యాల అర్బన్ : నంద్యాల ప్రముఖ సీనియర్ న్యాయవాది జూపల్లె స్వామి రెడ్డి మృతదేహంపై ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అవుకు ఆస్పత్రిలో ఎఆర్‌టి సేవలు ప్రారంభం

అవుకు : అవుకు పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఏఆర్టీ సేవలు బుధవారం అందుబాటులోకి వచ్చాయని జిల్లా ప్రోగ్రాం అధికారి ఆలీహేవర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు ప్రభుత్వం ఆసుపత్రిలో ఇకనుండి ఎయిడ్స్ పరీక్షలను జరిపి నివారణకు మందులను కూడా అందిస్తారని చెప్పారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు రవికుమార్, ఆకాష్, రాజ్ కుమార్, షేర్ ఇండియా ప్రోగ్రాం ఆఫీసర్, విహాన్ సంస్థ సభ్యులు, హ్యాండ్స్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయాలి

పాణ్యం : పాణ్యం మండలంలో రెండవ దశ నాడు-నేడుకు ఎంపికైన పాఠశాలల్లో పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని ఎంఇఒ కోటయ్య నాయక్, ఎంపిడిఒ దస్తగిరి తెలిపారు. బుధవారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. నాడు నేడు పనులు ఎంతవరకు వచ్చాయి, బిల్లులు ఏ విధంగా అప్లోడ్ చేయాలి, ఇంజినీరింగ్ అసిస్టెంట్‌లో ఎలా లాగిన్ కావాలి అనే విషయాలపై అవగాహన కలిగించారు. ఏపిఎం ప్రసాద్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు నారాయణ, జిలానీ బాషా, ఎంఆర్‌సిలు శ్రీహరి, రాజశేఖర్, నాగరాజు, ఆఫీసు సిబ్బంది సుభాన్, నాగరాజు పాల్గొన్నారు.

మిరపలో నల్ల తామర నివారణకు సస్యరక్షణ చర్యలు

కొలిమిగుండ్ల : మిరపలో నల్ల తామర పురుగు నివారణకు రైతులు అవగాహన కలిగి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఉద్యానశాఖ అధికారిని ధరణి తెలిపారు. బుధవారం బి.ఉప్పలూరు, నందిపాడు గ్రామాల్లో మిరప రైతులకు పంట సస్యరక్షణ చర్యలపై అవగాహన సదస్సులు నిర్వమించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిరపలో చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను వివరించారు. ఈశ్వరయ్య, మండల ఉపాధ్యక్షుడు ఎస్‌వి కష్టారెడ్డి, రైతులు, ఆర్‌బికె సిబ్బంది సుప్రియ, స్నేహ పాల్గొన్నారు.

రాయలసీమ అభివృద్ధికి ఐక్య ఉద్యమం

- రాయలసీమ సదస్సుల్లో సిపిఎం పిలుపు
- పది అంశాలపై తీర్మానం

ప్రజాశక్తి-అనంతపురం

అత్యంత వెనుకబడిన రాయలసీమ సమగ్రాభివృద్ధికై ఐక్య ఉద్యమాలు చేపట్టాలని సిపిఎం రాయలసీమ సదస్సులో తీర్మానించారు. 'రాయలసీమ సమగ్రాభివృద్ధి-ఆటంకాలు' అన్న అంశంపై సిపిఎం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లాలోని గుంతకల్లు పట్టణంలో రెండు రోజుల పాటు సదస్సు జరిగింది. ఈ సదస్సు బుధవారం నాడు ముగిసింది. అనంతరం సదస్సులో చర్చించిన అంశాలు, తీర్మానాలను సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్‌లు మాట్లాడారు. రెండు రోజుల సదస్సుల్లో రాయలసీమ వెనుకబాటుతనం, సమగ్రాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పది అంశాలపై తీర్మానాలు చేశారు. తీర్మానాల వివరాలు ఈ విధంగానున్నాయి.

1. రాయలసీమ సమగ్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.50 వేలకోట్లు కేటాయించాలి. మూడు సంవత్సరాల్లో ఈ నిధులు ఖర్చు పెట్టాలి.

సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి, పాల్గొన్న అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్

2. రాయలసీమలోని ప్రతిపాదిత ప్రాజెక్టులన్నీ మూడు సంవత్సరాలలో పూర్తిచేయాలి. ఈ ప్రాంత సాగుభూమికి సంవత్సరానికి ఒక్క పంటకైనా నీరివ్వాలి.
3. రాయలసీమ ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటుకు కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 20 సంవత్సరాలు పన్ను రాయితీ కల్పించాలి.
4. కడప జిల్లాలో ప్రభుత్వరంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలి.
5. అనంతపురంలో కేంద్రీయ విశ్వవిద్యాలయం, బెల్, నాసిన్ సంస్థలు పూర్తి చేయాలి. కర్నూలులో రూ.400 కోట్లతో ట్రిపుల్‌ఐటి, రైల్వేకోచ్ నిర్మాణ పరిశ్రమ స్థాపించాలి. తిరుపతిలో కండలేరు ప్రాజెక్టు, చిత్తూరులో చెన్నై-విశాఖ పారిశ్రామిక కారిడార్ హామీ అమలు చేయాలి.
6. వృత్తిదారులకు రక్షణ కల్పించాలి. చేనేతలో 11 రకాల రిజర్వేషన్లు అమలుచేయాలి. ఎస్సీ, ఎస్టీ, సబ్‌ప్లాన్ పటిష్ఠంగా అమలు జరపాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖల ద్వారా ఈ తరగతుల అభివృద్ధికి, స్వయం ఉపాధికి నిధులు కేటాయించాలి
7. హంద్రీనీవాకు 80 టిఎంసిలు నీరు కేటాయించాలి. పిల్ల కాలువలు తవ్వి ఆయకట్టుకు నీరివ్వాలి.
8. రాయలసీమలో మైనింగు ఇన్‌స్టిట్యూట్ ఏర్పాటు చేయాలి. మైనింగు ద్వారా వచ్చే ఆదాయంలో 50 శాతం రాయలసీమ ప్రాంతాభివృద్ధికి కేటాయించాలి
9. గత ప్రభుత్వ శాసనసభలో రాయలసీమకు ప్రకటించిన అభివృద్ధి పథకాలను పూర్తి చేయడంతోపాటు, కొత్త పరిష్కార చర్యలను చేపట్టాలి.
10. కార్పొరేట్ కంపెనీలకు వేల ఎకరాల ప్రభుత్వ భూములను అప్పజెప్పే విధానాన్ని ఆపాలి. గ్రామీణ ప్రాంతాల్లోని మిగులు భూమిని పేదలకు పంచాలి.

నేడు ఒపి విభాగం నూతన భవనం ప్రారంభం

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాలలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లో రోగుల కోసం నిర్మించిన ఓపి విభాగం నూతన భవనాన్ని నేడు ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజినిలు హాజరు కానున్నారు. దాదాపు రూ.3.50 కోట్లతో నిర్మించిన ఒపి విభాగం నేటి నుండి రోగులకు అందుబాటులోకి రానుంది.

గృహాలను త్వరగా నిర్మించుకోవాలి : ఎంపిడిఒ

కొలిమిగుండ్ల : గృహ లబ్ధిదారులు గృహాలను త్వరగా నిర్మించుకోవాలని ఎంపిడిఒ సుబ్బరాజు తెలిపారు. బుధవారం మండలంలోని తుమ్మలపెంట గ్రామ సచివాలయంలో ఎంపిడిఒ సుబ్బరాజు, వైసిపి నాయకులు మల్లేశ్వర రెడ్డి, ఉప సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సుబ్రహ్మణ్యం, ఈఓఆర్‌డి తహేరా హుస్సేన్‌లు, లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పంచాయతీ సెక్రటరీ వెంకట సుబ్బయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్ రఘు రాముడు, వర్క్ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ ఫాల్గొన్నారు.

నేడు సాగు నీటి సలహా మండలి సమావేశం

నంద్యాల కలెక్టరేట్ : రబీ పంటలకు సాగునీరు అందించేందుకు జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గురువారం నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా, ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులు పాల్గొననున్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి బనగానపల్లె

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలన్నదే జగనన్న ధ్యేయమని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పలుకూరు 1వ సచివాలయంలో పరిధిలో రెండవ రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి, మండల కన్వీనర్ గుండం నాగేశ్వర రెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, పలుకూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కోనేటి సుమలత, ఉపసర్పంచ్ శివకృష్ణ, ఎంపీటీసీ లక్ష్మీదేవి, వైసీపీ నాయకులు తెలుగు రాముడు, కామిని బాలుడు, బషీర్, బుజ్జన్న, ధర్మారావు, సుబ్రహ్మణ్యం బలరాముడు, ఎంపిడిఒ శివరామయ్య, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

నంద్యాల కలెక్టరేట్ : నంద్యాల పట్టణంలోని 1వ వార్డు హరిజన వాడలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం 58వ రోజు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి నిర్వహించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు వివరించారు. వార్డులో ప్రజలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటిని అక్కడే ఉన్న అధికారులకు చెప్పి పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నీసా, ఏపి ఎస్పీడీసీఎల్ చైర్మన్ డా.శశికళ రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ మునయ్య, కన్నమ్మ, ఎర్రన్న, సాయిబాబా, బాబు శేఖర్, జయకుమార్, నాయకులు పాల్గొన్నారు. **పాములపాడు :** ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. వేంపెంట మజార గ్రామమైన గుండాలనట్టులో గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి తిరిగి పథకాల లబ్ధిని వివరించారు. ఎంపీడీవో నాగ శివ లీల, తాసిల్దార్ షానవాజ్, సర్పంచ్ మాణిక్యమ్మ, ఎంపీటీసీ బోనాల నాగలక్ష్మమ్మ, నాయకులు రామలింగేశ్వర రెడ్డి, రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ రామ సుబ్బయ్య, చలమారెడ్డి, భాస్కర్, కో ఆప్టేడ్ మెంబర్ ముర్తుజ అలీ, ఇస్కాల గ్రామ సర్పంచ్ మౌలాలి, తుమ్మలూరు సర్పంచ్ వరప్రసాద రావు, బంగారు, రాములమ్మ, రాజన్న, స్వామి దాసు పాల్గొన్నారు. **వెలుగోడు :** వెలుగోడులో గడప గడప కార్యక్రమం రెండో రోజు ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి నిర్వహించారు. కాలేజ్ బైపాస్ రోడ్డు ప్రాంతంలో వీధిలైట్లు, నీటి సమస్యపై అధికారులకు ఎన్నిసార్లు అర్జీలు అందజేసిన పట్టించుకోవడంలేదని ఎమ్మెల్యేకు ప్రజలు విన్నవించారు. తక్షణమే ఆయన స్పందించి విద్యుత్ శాఖ, పంచాయతీ కార్యదర్శులను సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని హెచ్చరించారు. నంద్యాల పార్లమెంట్ అధికార ప్రతినిధి దేశం తిరుపం రెడ్డి, మండల అధ్యక్షులు అంబాల ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి కాంట్రాక్టర్, సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి, అడ్వకేట్ ఆసిఫ్ అలి ఖాన్ అధికారులు ఎంపీడీవో అమానుల్లా, డిప్యూటీ తహసీల్దారు శ్రీనివాసులు, హౌసింగ్ ఏఈ శ్రీను, విద్యుత్ శాఖ ఏఈ రవీంద్ర నాయక్, ఎం పి పి రమేష్, సర్పంచ్ జయపాల్, వైస్ ఎంపీపీలు ఎంపీటీసీలు చికెన్ బాబు, శంకర్ నాయక్, ఎంపీటీసీ ఫ్రూట్ చాంద్, మదీనా షంషీర్ మండల నాయకులు పాల్గొన్నారు.

సచివాలయలను ప్రారంభించిన ఎమ్మెల్యే : పట్టణంలోని ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయాలలో ఆవరణలో మూడు నాలుగు సచివాలయాలను ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి మండల నాయకులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం పాత్రికేయుల దినోత్సవం సందర్భంగా వెలుగోడు మండల పాత్రికేయులతో కలిసి కేక్ కట్ చేశారు.



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని

మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆర్థర్

పత్రికా దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే శిల్పా

చెంచులకు ఉపాధి పనులు : పిడి

ప్రజాశక్తి - ఆత్మకూరు

చెంచు గిరిజన కుటుంబాలకు ఉపాధి పనులు కల్పించేందుకు తగిన చర్యలు చేపట్టాలని డ్వామా పిడి రామచంద్ర రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకొని రావడంతో పాటు ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని అన్నారు. ఎన్ఆర్‌జిఎస్ పథకానికి సంబంధించి ఆధార్ ను అనుసంధానం చేయాలని అన్నారు. సిబ్బంది క్రమశిక్షణతో పని చేయాలని, పలు అంశాల పైన ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మోహన్ కుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఎం ఏసుదాసు, ఐటిడిఏఎస్ఓ కేజే నాయక్, ఏపీవో నాగమ్మ, సిటిపి షేక్షావలి, ఈసీ గౌస్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పత్తికొండకు భారీగా తరలి వెళ్లిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - బేతంచెర్ల

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పత్తికొండలో జరుగుతున్న 'బాదుడే – బాదుడు' కార్యక్రమానికి విచ్చేస్తున్న సందర్భంగా బేతంచెర్ల మండలం నుండి నాయకులు, కార్యకర్తలు బుధవారం నాడు 40 వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. బేతంచెర్ల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ ఉన్నం యల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి శిక్షావలి చౌదరిల ఆధ్వర్యంలో టిడిపి నేతలు పత్తికొండకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఉన్నం చంద్రశేఖర్ చౌదరి, రామ్మూర్తి, మేకల నాగరాజు, రూబెన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రాముడు, పట్టణ అధ్యక్షుడు గూటం శివ, రవీంద్ర నాయక్, రామ్మూర్తి, తిమ్మయ్య, సూర్య, నంద్యాల మధు, శివ, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేయండి : సిఐటియు

బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలో గురువారం జరిగే సిఐటియు రెండవ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి రత్నమయ్య కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ కార్మికులు, కర్షకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పోరాటం చేస్తున్న సిఐటియు రెండో మహాసభలను ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. మహా సభలో మండల సిఐటియు విధివిధానాలపై సమీక్ష సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ప్రజా పోరాటాల విజయాలు తదుపరి ప్రజా ఉద్యమాలను గురించి చర్చించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు. ప్రజాస్వామివాదులు. సిపిఎం నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంను పరిశీలిస్తున్న చైర్మన్ భరత్ కుమార్ రెడ్డి

ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్రకృతి వ్యవసాయంతో పెట్టుబడులను తగ్గించి అధిక ఆదాయాలను పొందచ్చని జిల్లా అడ్వైజరీ బోర్డు చైర్మన్ భరత్ కుమార్ రెడ్డి, డిఏఓ మోహన్ రావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర రెడ్డి, జెడ్పీటిసి శ్రీరామ రెడ్డి, మాజీ జెడ్పీటిసి దిలీప్ చక్రవర్తి పేర్కొన్నారు.. బుధవారం మండల పరిధిలోని మాధవరం గోపాలనగరం బావిపల్లి మెట్టుపల్లి గ్రామాలలోని ప్రకృతి వ్యవసాయం అవలంబిస్తున్న పంట క్షేత్రాలను సందర్శించి ప్రకతి వ్యవసాయం అవలంబిస్తున్న రైతులతో వారి అభిప్రాయాలను కనుగొన్నారు. వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ అశోక వర్ధన్ రెడ్డి, హెచ్ఓ కళ్యాణి, ఏవో షెక్షావలి, ప్రకృతి వ్యవసాయ విభాగం జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నరేంద్రారెడ్డి, ఎన్ఎఫ్ ఏ సందీప్, డిఆర్పి రవీంద్రనాథ్, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎస్ లక్ష్మీనారాయణ, రఘురామయ్య, చెన్నప్ప, వెంకటేశ్వర్లు, అశోక్ కుమార్, రైతులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

సచివాలయాలు కట్టకుండానే బిల్లులు డ్రా

- సామాజిక తనిఖీలో భారీగా అవినీతి గుర్తింపు

ప్రజాశక్తి - పాములపాడు

మండలంలో 2020–21, 2021–22 సంవత్సరాల్లో జరిగిన పంచాయతీ రాజ్ పనులు, ఎన్ఆర్ఈజీఎస్ పనులలో గత నాలుగు రోజుల నుండి సోషల్ బృందాలు గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి సామాజిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో అవినీతి జరిగిన్నట్లు సోషల్ బృందం గుర్తించింది. బుధవారం నాడు ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో బహిరంగ ప్రజా వేదికలో డిఆర్పీలు చేసిన పనులను వాటిలో జరిగిన అవినీతిని చదివి వినిపించారు. మొత్తం రెండు సంవత్సరాల గాను మండలంలో రూ.13,40,75,734 పనులు జరుగగా.. ఇందులో రూ.82 లక్షలు అవినీతి జరిగినట్లు సోషల్ ఆడిట్ బృందం గుర్తించింది. అందులో పంచాయతీరాజ్ శాఖకు సంబంధించి రూ.80 లక్షలు ఎన్ఆర్ఈజీఎస్ శాఖకు సంబంధించి 2 లక్షలు గుర్తించినట్లు వెల్లడించారు ప్రజా వేదికకు హాజరైన అధికారులు వాటిని పరిశీలించి మొత్తం 26,95,482 అవినీతి జరిగినట్టు నిర్ధారించారు. అందులో పంచాయతీ రాజ్ శాఖ సంబంధించి రూ.25,80,669 ఎన్ఆర్ఈజీఎస్ కు సంబంధించి 1,14,813 నిర్ధారించారు. ఎన్ఆర్జిఎస్‌లో దాదాపుగా లక్ష రూపాయల వరకు రైతులు ఇచ్చిన మొక్కలు చనిపోయినట్లు ఆడిట్ విచారణ తెలిపారు. పంచాయతి రాజ్ శాఖకు సంబంధించి సచివాలయాలు కట్టకుండానే బిల్లులు డ్రా చేసినట్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో పిడి రామచంద్రారెడ్డి, అడిషనల్ పిడి సలీం బాష, ఏపీడీలు అన్వర్ బేగం, ఏసుదాసు క్వాలిటీ కంట్రోల్ ఏఈ భాగ్యరాజు, ఎస్ఆర్పి నాగార్జున, ఏపీవోలు విమలమ్మ, అలివేలు మంగమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు .

గ్రామ సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి - మిడుతూరు

మండలంలోని తిమ్మాపురం గ్రామ సచివాలయంను ఎంపీడీవో జీవన్ రెడ్డి, ఈఓఆర్‌డి బుధవారం సందర్శించి, రిజిస్టర్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సచివాలయ సిబ్బందికి వారు సూచనలు చేశారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఎస్‌డబ్ల్యూ పిసిషెడ్డును సందర్శించి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపురం గ్రామ సర్పంచ్ చింతకుంట నాగసామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు షఫీ అహమ్మద్, ఫరీద్ అహమ్మద్ ఇంజనీరిం గ్ అసిస్టెంట్ హరీష్ నాయుడు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్న క్రీడా సంబరాలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - నందికొట్కూరు

జగనన్న క్రీడా సంబరాలకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సర్వం సిద్ధమైంది. నేడు వాలీబాల్ కబడ్డీ క్రీడాంశాలలో, శుక్రవారం ఈనెల 18న క్రికెట్ సెలక్షన్స్ నిర్వహిస్తారు. ఇందుకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను క్రీడల చైర్మన్, ఎంపీడీవో శ్రీమతి శోభారాణి బుధవారం పరిశీలించి సంతప్తి వ్యక్తం చేశారు. ఆమె వెంట క్రీడల కన్వీనర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ, నంద్యాల జిల్లా శాప్ కోఆర్డినేటర్ స్వామి దాసు రవికుమార్, క్రీడా కమిటీ సభ్యులు సూది రెడ్డి రమేష్ రెడ్డి, మాధవరం బాబు,చిన్న రాగన్న ఉన్నారు.

పాలకుల విధానాలే కార్మికులకు శాపాలు : వ్యకాసం

ప్రజాశక్తి -మిడుతూరు

మాట్లాడుతున్న వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగేశ్వర రావు

పాలకుల విధానాల వల్లే వ్యవసాయ కార్మికులకు, మిడుతూరు మండలానికి శాపంగా మారిందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగేశ్వరరావు ఆరోపించారు. బుధవారం మిడుతూరు మండల కేంద్రంలో వెలుగు కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల మహాసభలు టి ఓబ్లేస్ అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ మిడ్తూర్ మండలానికి సాగు, తాగునీరు లేక ప్రతి సంవత్సరం కరువు కాటకాలతో రైతులు అప్పులపాలు కావడం ,వ్యవసాయ కార్మికులకు పనులు లేక ఇతర ప్రాంతాలకు వలసలు పోవడం జరుగుతుందని అన్నారు. మండలంలో అలగనూరు రిజర్వాయర్ ఉన్నప్పటికీ ,హంద్రీనీవా పక్కనే ఉన్నప్పటికీ మండలానికి ఒక గ్రామానికి కూడా ఒక్క ఎకరాకు నీరు రావడంలేదని ఆయన పేర్కొన్నారు. మండలాలలో వేలాది ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతమైన అని ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని నిజమైన పేదలకు పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి ఫకీర్ సాహెబ్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ద్వారా కుటుంబానికి 200 రోజులు పని కల్పించి, పనుల దగ్గర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం సిఐటియు మండల అధ్యక్షులు లింగస్వామి మాట్లాడారు. తదనంతరం వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా టీ ఓబులేసు, కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షులు చిన్నస్వామి, బాలకృష్ణ, సహాయ కార్యదర్శి కాసిం, సుజ్ఞానం, దాసు, కమిటీ సభ్యులుగా లీలమ్మ, నాగ శేషులు, దేవన్న, మద్దిలేటి, చెన్నమ్మ, వెంకటమ్మ, 20 మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

భూమిలేని ప్రతి కుటుంబానికి భూమి ఇవ్వాలి : వ్యకాస

కొత్తపల్లి : రెక్కల కష్టంపై ఆధారపడి జీవిస్తున్న సాగు భూమి లేని పేదలకు ప్రతి కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమి ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి స్వాములు, బాలయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు సంజీవ రాయుడు డిమాండ్ చేశారు. బుధవారం వ్యవసాయ కార్మిక సంఘం కొత్తపల్లి మండల ద్వితీయ మహాసభ మండల కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాల పేరుతో నగదు బదిలీ కార్యక్రమానికి తెరతీసిందని, దీంతో పేదలకు ఒరిగిందేమీ లేదన్నారు. పేదలకు భూ పంపిణీ చేపట్టినట్లయితే వారి కుటుంబాలు బాగుపడతాయి అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం చేసిన పోరాటాల ఫలితంగా కోనేరు రంగారావు కమిటీని వేసి 60 లక్షల ఎకరాలు భూ పంపిణీకి సిద్ధంగా ఉందని తేల్చారు. కానీ భూ పంపిణీకి మాత్రం గత తెలుగుదేశం ప్రభుత్వం గానీ ఇప్పుడున్న వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గానీ సుముఖంగా లేదు అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నరేష్, కార్యదర్శిగా రాజేష్, ఉపాధ్యక్షులుగా ఏసన్న, నరసింహ, సహాయ కార్యదర్శులుగా ప్రసాద్, చంద్రశేఖర్, 11 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు సంపత్, దేవకుమార్, సత్యరాజు, అశోక్, రాముడు, సిసింద్రీ బాబు, దేవరాజు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ పత్రికా దినోత్సవం

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో జాతీయ పత్రిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దయ్య యాదవ్, బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు గుండం సర్వేశ్వర రెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా, నిస్వార్ధంగా వార్తలు రాస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పని చేస్తున్న జర్నలిస్టులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ పక్కా గృహాలు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, కార్యదర్శి షాషావలి, మండల అధ్యక్షులు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు రఘురామిరెడ్డి, మధు, ప్రధాన కార్యదర్శి బాల చెన్నయ్య, కార్యదర్శి రాజేశ్వరప్ప, నాయకులు పాల్గొన్నారు. **పాణ్యం :** దేశంలో పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు వేసేలా పాలకుల విధానాలు ఉన్నాయని ఏపిడబ్ల్యూజెఎఫ్ పాణ్యం నియోజకవర్గ కార్యదర్శి నీలం సత్యనారాయణ పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులపై నిత్యం ఎక్కడో ఒకచోట అక్రమ కేసులు, బెదిరింపులు పెరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్‌లో దేశ మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్న పరిణామాలు ప్రస్తుతం పెరుగుతున్నాయని చెప్పారు. పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు ప్రత్యేక కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నియోజకవర్గ అధ్యక్షుడు సుబ్బయ్య, ఉపాధ్యక్షుడు రమేష్, సహాయ కార్యదర్శి శ్రీను పాల్గొన్నారు. **నందికొట్కూరు :** పాత్రికేయుల పై దాడులు విపరీతంగా పెరిగిపోయాయని, రక్షణ కల్పించాలని, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని విలేకరులు డిమాండ్ చేశారు. నందికొట్కూరు పట్టణంలో బుధవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వివిధ పత్రికలకు చెందిన పాత్రికేయుల, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పత్రికా దినోత్సవమును ఘనంగా నిర్వహించా రు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అక్రమాలు, అన్యాయాలను వెలుగులోకి తెస్తూ సమాజ హితం కోసం శ్రమిస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిజాన్ని నిర్భయంగా తమ గళంతో, కలం తో ప్రపంచానికి వినిపిస్తూ ప్రజలను చైతన్యవంతులు చేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి అసెంబ్లీ ఇంచార్జ్ లింగాల స్వాములు, నాగేష్, గోపి, చంద్రశేఖర్, స్వామన్న, నల్లమల్ల స్వాములు, ఆనంద్, స్వామన్న, వైసిపి ఎస్సీ సెల్ నాయకులు కాటే పోగు సురేష్, ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** జాతీయ పత్రికా దినోత్సవంను పట్టణంలోని ఆర్ అండ్ బి విశ్రాంతి భవనం నందు పాత్రికేయులు కేకులు కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు జోసఫ్ చంద్రశేఖర్, శివ గౌడ్, శీలం శేషు, శ్యామ్, విశ్వేశ్వరుడు, తదితరులు మాట్లాడుతూ పాత్రికేయుల హక్కుల పరిరక్షణకు పోరాటం చేయాలన్నారు.

ఆత్మకూరు: మాట్లాడుతున్న పాత్రికేయులు

గ్రంథాలయ ఉద్యమకారుల పాత్ర మరువలేనిది

ప్రజాశక్తి - నంద్యాల

గ్రంథాలయ ఉద్యమంలో ప్రముఖులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు, అయ్యంకి వెంకటరమణయ్య, పాతూరి నాగభుషణం, వెలగ వెంకటప్పయ్య, ఎస్ఆర్. రంగనాథన్‌ల పాత్ర మరువలేనిదని డాక్టర్ .గెలివి సహదేవుడు పేర్కొన్నారు. 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా బుధవారం గ్రంథాలయాధికారి ఎస్.రాధా బాయి పర్యవేక్షణలో ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళ్లలర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. కార్యక్రమంలో డిగ్రీ కాలేజీ రిటైర్డ్ లైబ్రేరియన్ ఎంసి.వి.సుబ్బారావు, వైఎస్.రంగస్వామి, రిటైర్డ్ డిప్యూటీ మేనేజర్ (ఆంధ్ర బ్యాంకు), ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు. **పాణ్యం :** పాణ్యంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళ్లలర్పించారు. గాడిచర్ల వంశీయులకు సన్మానం చేశారు. గ్రంథాలయ అధికారిని భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. **కోవెలకుంట్ల :** గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలని రిటైర్డ్ గ్రంథాలయ అధికారి నరసింహారెడ్డి పేర్కొన్నారు. శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకున్నారు. పుస్తక నిక్షిప్త నిర్వాకుడు పి. జగన్, రజియా, పాఠకులు, సిబ్బంది పాల్గొన్నారు. **బేతంచర్ల :** సమాజాభివృద్ధిలో గ్రంథాలయాల పాత్ర అత్యంత కీలకమైనదని బేతంచర్ల మండల విద్యాశాఖ అధికారి సోమశేఖర్ అన్నారు. 55వ జాతీయ గ్రంథాలయాల వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని గ్రంథాలయం నందు మధు శేఖర్ ఆధ్వర్యంలో గ్రంథాలయ రూపకర్తలైన గాడి చర్ల హరి సర్వోత్తమరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సోమశేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్థానిక గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి, మధు, శ్రీనివాసు, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** యువత విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని స్థానిక గ్రంథాలయ అధికారి రాకేష్ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల్లో సందర్భంగా బుధవారం నాడు యువతకు పలు విషయాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. **గడివేముల :** స్థానిక గ్రంథాల యం నందు వారోత్సవాలను బుధవారం గ్రంథాలయాధికారి వి. వెంకటేశ్వర రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గడివేముల గ్రామ సర్పంచ్ రవణమ్మ, మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ రెడ్డి పాల్గొని మాట్లాడారు. **గోస్పాడు:** స్థానిక గ్రంథాలయంలో గ్రంథాలయం అధికారి వజ్రాల భవాని ఆధ్వర్యంలో ఉద్యమకారుల చిత్రపటాలకు నివాళ్ళ అర్పించారు. పంచా యతీ కార్యదర్శి ప్రసాద్, కార్తీక్ వీరేంద్ర, తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** మండల కేంద్రంలో గ్రంథాలయ అధికారి మధు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్స వాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ శర్మ, రామకృష్ణ, హుస్సేన్ శెట్టి, సర్దార్ శకుంతలమ్మ పాల్గొన్నారు. **వెలుగోడు :** గ్రంథాలయ అధికారి ఎన్‌వి. సుమలత ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాలను బుధవారం నిర్వహించారు. లిటిల్ ఏంజెల్స్ స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు.

రాయలసీమ ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం

(5వ పేజీ తరువాయి..) మా మద్దతు అని విద్యార్థి సంఘాలు, ఉద్యోగ,ఉపాధ్యాయ,మేధావి వర్గాలు ముక్తకంఠంతో నినాదాలు చేశాయి. ఆళ్లగడ్డ పట్టణంలో పరిపాలన వికేంద్రీకరణకు మద్దతుగా విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రా రెడ్డిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో మేధావులు, న్యాయవాదులు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు ముక్తకంఠంతో శ్రీ బాగ్ ఒడంబడిక అంశంతో పాటు న్యాయ రాజధాని ఏర్పాటు, పరిపాలన వికేంద్రీకరణకు మద్దతుగా ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. వైసిపి రాష్ట్ర మైనార్టీ రాష్ట్ర కార్యదర్శి షేక్ బాబులాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, గంధం రాఘవరెడ్డి, రంగేశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి,, భూమా చెంచి రెడ్డి,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, నాసారి వెంకటేశ్వర్లు, నరసింహ ప్రసాద్, పత్తి తులసీశ్వర రెడ్డి, ప్రజ్ఞ నరసింహారెడ్డి, న్యాయవాదులు సూర్య నారాయణ రెడ్డి, సరిత, సోమశేఖర్ రెడ్డి, ప్రైవేట్ పాఠశాల సంఘం నాయకులు అమిర్ భాష, కరస్పాండెంట్లు ఓబన్న, విశ్వశాంతి శ్రీనాథరెడ్డి, రాష్ట్ర ఎన్జీవో సంఘ ఉపాధ్యక్షులు దస్తగిరి రెడ్డి, సీనియర్ పాత్రికేయులు కేపీవి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె రూరల్ :** బనగాన పల్లెలోని పొదుపు భవనంలో వికేంద్రీకరణకు మద్దతుగా జెఏసి ఆధ్వర్యం లో నియోజకవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపి రెడ్డి హాజరై మాట్లాడారు. జెఏసి చైర్మన్ డాక్టర్ రవికుమార్, డాక్టర్ మహ్మద్ హుస్సేన్, లాయర్ మాధవరెడ్డి, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు నాగముని, పిఆర్‌టియు పుల్లారెడ్డి, ఎన్జీవో గువ్వల రామకృష్ణారెడ్డి, వైసిపి మండల నాయకుడు గుండం నాగేశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ సన్నల జనార్ధన్ రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ, ఉపాధ్యక్షురాలు మంగవరపు లక్ష్మీదేవి, సర్పంచులు ఈసారి ఎల్లమ్మ, జీసిఆర్ సూర్యనారాయణ రెడ్డి, ఎంపిటిసిలు కోడూరు రామచంద్ర రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ సాదుల శివశంకర్ రెడ్డి, ఉద్యోగ, వ్యాపార, నాయకులు తదిత రులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** రాయలసీమ హక్కుల కోసం ఉద్యమించాలని సామాజిక రాయలసీమ మహాసభ కన్వీనర్ ప్రముఖ వైద్యుడు డాక్టర్ నాగన్న అన్నారు. మూడు రాజధానులు, అభివృద్ధి వికేంద్రీకణ కొరకు బుధవారం నాడు జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గౌడ్ సెంటర్లో మానవ హారం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక రాయలసీమ మహాసభ కన్వీనర్ ప్రముఖ వైద్యుడు డాక్టర్ నాగన్న మాట్లాడుతూ రాయలసీమలో అన్ని వసతులు ఉన్నాయని, ప్రత్యేక రాయలసీమ కోసం అందరూ ఉద్యమించాలని అన్నారు. వైసిపి శ్రీశైల నియోజవర్గ సమన్వయకర్త శిల్పా భువనేశ్వర్ రెడ్డి, ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా, విద్యా సంస్థల యాజ మాన్యులు వెంకటేశ్వర్లు, గంజి రాజశేఖర్, ప్రముఖ న్యాయవాదులు సుధాకర్ రెడ్డి, తదితరులు మాట్లాడారు. వైసిపి నాయకులు అంజాద్ అలీ, జడ్పిటిసి సభ్యుడు శంకర్ రెడ్డి, ఎన్జీవో సంఘం నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, కౌన్సిలర్లు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు

ఆత్మకూరులో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, నాయకులు

రిటైర్డ్ ఆర్మీ జవాన్ కుటుంబానికి న్యాయం చేయండి : జనసేన

ప్రజాశక్తి - శిరివెళ్ల

జగనన్న లే అవుట్ కోసం శిరివెళ్లకు చెందిన రిటైర్డ్ ఆర్మీ జవాన్ సల్లా శివ గుర్రప్ప ఐదెకరాల పొలాన్ని ఆక్రమించుకోవడం దారుణమని, బాధితుడికి న్యాయం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి వై.విశ్వనాథ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రిటైర్డు ఆర్మీ జవాన్ పొలాన్ని లాక్కొని వేసిన జగనన్న లే అవుట్‌ను జనసేన పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2009లో వైఎస్.రాజశేఖర్ రెడ్డి హయాంలో రిటైర్డు ఆర్మీకి 5 ఎకరాల భూమిని ఇవ్వగా దాదాపు 20 లక్షల పైగా ఖర్చు చేసి దాదాపు 10 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారని తెలిపారు. 2019లో వైసిపి ప్రభుత్వం వచ్చాక రిటైర్డ్ ఆర్మీ భూమిని లాక్కొని జగనన్న కాలనీనీ ఏర్పాటు చేసి ప్లాట్స్ వేశారన్నారు. రిటైర్డు ఆర్మీకి మరొక్కచోట 5 ఎకరాల భూమిని కేటాయిస్తామని చెప్పిన అధికారులు ఇంత వరకు భూమిని ఇవ్వకపోగా, జగనన్న కాలనీగా మార్చిన స్థలాన్ని ఇంత వరకు పేద ప్రజలకు కూడా ఇవ్వలేదన్నారు. జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ తక్షణమే ఆర్మీ జవాన్ కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మైలేరి మల్లయ్య, పసుల నరేంద్ర యాదవ్, రంగ, గురునాథ్ రాయల్, పిచికె రాజు, మారేళ్ల మనోజ్, బండి రామచంద్రుడు, సజ్జల నాగేంద్ర, దూలం చైతన్య పాల్గొన్నారు.

OFFICE OF THE BETHAMCHERLA NAGARAPANCHAYAT
e-PROCUREMENT TENDER NOTICE

The Municipal Commissioner, Bethamcherla Nagarapanchayat, Nandyal Dist. Andhra Pradesh, State, inviting Tenders vide, Tender Notice No.
Roc No. 597/15th FC 2020-21- & GGMP 2022-23/E1, Dated 16-11-2022 in Bethamcherla Nagarapanchayat.

1. Total No. works : 02 Work under GGMP 2022-23,
01 Work under 15th FC
02 Work under 15th FC (2nd call)
2. Total value of works : 44.06 Lakhs under 15th FC - 2020-21 and GGMP - 2022-23,
3. Name of works : Laying of CC Road, CC Drain and Pipeline at Bethamcherla Nagarapanchayat.

The can Download on AP e-Procurement portal from 17-11-2022 to 01-12-2022 (15:30 Hrs).
Due date for submission of bid 01-12-2022 @ (16:00Hrs).
Bid Opening Date : 01-12-2022 @ (16:30 Hrs)
Please visit www.apeprocurement.gov.in portal for further details.
Name & Address of the officers to Contact :
Municipal Commissioner : 9110520903.
Municipal Engineer : 9490210543

MUNICIPAL COMMISSIONER
Bethamcherla Nagarapanchayat.

బర్డ్స్ విద్యార్థి నవోదయకు ఎంపిక

ప్రజాశక్తి - చాగలమర్రి

ఎంపికైన విద్యార్థితో హెచ్ఎం

మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని బర్డ్స్ ఉన్నత పాఠశాల విద్యార్థి నవోదయకు ఎంపికైనట్లు బర్డ్స్ డైరెక్టర్ పాల్ రాజారావు, హెచ్ఎం సింధూ రలు తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో వారు మాట్లాడుతూ పాఠశాలకు చెందిన లీలాపవన్ నరసింహ క్రమశిక్షణ, పట్టుదలతో చది ఇటీవల జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షలో 80 మార్కులకు గాను 71 మార్కులు సాధించి అత్యంత ప్రతిభ కనబరచి నవోదయకు ఎంపికయ్యాడన్నారు. ఎంపికైన విద్యార్థి నరసింహను బర్డ్స్ డైరెక్టర్ పాల్ రాజారావు,హెచ్ఎం సింధూరలతో పాటు యాజమాన్యం,ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది,తదితరులు అభినందించారు.

విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు : ఎపిడి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

ఉపాధి హామీ పథకం ఉద్యోగులు విధుల్లో ఎలాంటి అలసత్వం వహించిన చర్యలు నంద్యాల జిల్లా ఎపిడి బాలాజీ నాయక్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న పనులపైన పని విధానం పైన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపిడి బాలాజీ నాయక్ హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ సిబ్బంది తమ విధులు పట్ల అంకితభావంతో పనిచేయాలని ఏపీడి తెలిపారు. ఈ సమావేశంలో క్లస్టర్ టిపి సుబ్బారెడ్డి, ప్లాంటేషన్ సూపర్వైజర్ సుబ్బయ్య, ఏపీఓ వసుధ, ఈసీ వరదరాజులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిగ్రస్తుల గుర్తింపు సర్వేను తనిఖీ

ప్రజాశక్తి - నంద్యాల రూరల్

మండలంలోని చాపిరేవుల, మద్దూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో బుధవారం చేపట్టిన కుష్టు వ్యాధిగ్రస్తుల ఇంటిఇంటి సర్వేను నంద్యాల జిల్లా కుష్ఠు విభాగం సిబ్బంది మల్లికార్జున రెడ్డి, వైద్య అధికారి విజయకుమార్, వై.గంగాధర్‌లు బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లను అందిస్తున్న ఐసిడిఎస్ సిడిపిఓ షంషాద్ బేగం

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - డోన్: పట్టణంలోని వైయస్ నగర్‌లో ఉన్న హోసన్న వృద్ధాశ్రమంలో ఉండే వృద్ధులకు చలి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారికి దుప్పట్లను ఐసిడిఎస్ సిడిపిఓ షంషాద్ బేగం ఆధ్వర్యంలో బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ షంషాద్ బేగం మాట్లాడుతూ చలికాలంలో వృద్ధులు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ఉద్దేశంతో దుప్పట్లను అందించినట్లు తెలిపారు. వృద్ధులకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. సమాజంలో ఉండే ప్రతి ఒక్కరూ వృద్ధులకు బాధ్యతగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ వృద్ధుల పట్ల మానవత్వ విలువలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వైఎస్ఆర్ రఫీ, కౌన్సిలర్ శరత్, వైసిపి కార్యకర్త శీను, సూపర్వైజర్లు సుగుణమ్మ, పరమేశ్వరి, అంగన్వాడి వర్కర్లు సుగుణ,సులోచన,ఐసిడిఎస్ ఆఫీస్ సిబ్బంది అనిత, వృద్ధాశ్రమ నిర్వాహకులు జాన ప్రభాకర్, వృద్ధాశ్రమ సూపర్వైజర్ మస్తాన్ బి, వృద్ధులు పాల్గొన్నారు.

మహారాజ శ్రీ కర్నూలు అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P No.61/2022 in O.S. No.341/2017

N. నాగప్రసాద్. ...D.Hr

-Vs-

P. సరోజమ్మ పోతివారసులు
P. విజయన్న వగైరా. ...J.Drs

2 J.Dr కు రూలు 242 C.R.P ప్రకారం నోటీసులు

2. P.రవికుమార్ తండ్రి P. దాసు @ రోషన్న, బేతంచర్ల రోడ్డు, బనగానపల్లె గ్రామం,కర్నూలు జిల్లా, (నంద్యాల జిల్లా).

పై నంబరు E.P లో D.Hr లేట్ P. సరోజమ్మ తాలుకు బనగానపల్లె స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో అకౌంట్ నెం. 11306609844 IFSC Code No. SBIN0001179 లో ఉన్న మొత్తమును పై నంబరు లోకి తెప్పించమని అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 2వ J.Dr అయిన నీకు అక్షేపణలు వున్న యెడల 21–12–2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 21-12-2022

C. **లక్ష్మణ్ స్వామి,**
D.Hr పరం న్యాయవాది,

మహారాజశ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి గారి కోర్టులో

IA 598/2022 OS 29/19

సి.బాల మణికంఠ. ... పిటిషనరు/వాది

V/s.

వడ్డె బత్తుల వెంకటరమణ
S/o. లేటు మద్దయ్య,
R/o. H.No. 8/362,
ప్యాపిలి గ్రామం, ప్యాపిలి మండలం,
నంద్యాల జిల్లా. ...రెస్పాడెంటు/ప్రతివాది

Under Order 20 Rule 18 C.P.C మేరకు నోటీసు

పై నెంబరు అర్జీనందు అర్జీదారుడు, రెస్పాండెంటు ఇంటి యొక్క (దావా షెడ్యూలు) విషయం పై డిక్రీ అయినది సదరు అర్జీ నందు ఫైనల్ డిక్రీ కోరుతూ అర్జీ దాఖలు చేసివున్నాడు. సదరు అర్జీ యొక్క వాయిదా తేది 12–12–2022 న వున్నది. సదరు విషయంపై ఉదయం 10–00 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల మీరు గానీ మీ తరపు న్యాయవాది గారు గాని హాజరు కావలయును. లేనిచో సదరు అర్జీని మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 12-12-2022

M. NAGABUSHANA REDDY, M.A.LLB
A. SREEDHAR, B.Sc.BL
V. RAVI PRAKASH, B.A.BL
S.HEENA BEGUM, B.Com.(Comp)LLB
DHr తరపు న్యాయవాదులు
Dhone-518222, Nandyal (Dt), A.P.
Cell : 9440294133

మహారాజశ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిలు జడ్జి గారి కోర్టులో

O.S.No. 148/2022

కె.రామపుల్లయ్య. ...వాది

V/s.

దేరంగుల నాగేశ్వరరావు
S/o. D. సుంకన్న,
Rtd RTC ఎంప్లాయ్
H.No.3/11A, చింతలపేట గ్రామం,
డోన్ మండలం, నంద్యాల జిల్లా.
...ప్రతివాది

దావా సమను

పై నెంబరు దావాలోని వాది, ప్రతివాది అయిన మీపై దావా ప్రాంసరు బాకీ రాబట్టు కొనుటకు గాను దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావా వాయిదా 16–12–2022న వున్నది. పై తేదిన ఉదయం 10.00 గంటలకు మీరు గాని మీ తరుపు వకీలు గారు గానీ పై కోర్టు నందు హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవచ్చును. లేనిచో సదరు దావా మీ పరోక్షమున తీర్మానంచబడునని తెలియజేయు చున్నాము.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 16-12-2022

M. NAGABUSHANA REDDY, M.A.LLB
A. SREEDHAR, B.Sc.BL
V. RAVI PRAKASH, B.A.BL
S.HEENA BEGUM, B.Com.(Comp)LLB
DHr తరపు న్యాయవాదులు
Dhone-518222, Nandyal (Dt), A.P.

మహారాజ శ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

S.O.P. No. 2/2015 .

శాంతి@ M.రమాదేవి వగైరా.
...అర్జీదారులు

-Vs-

M/s భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్
Rep by its జనరల్ మేనేజర్, కర్నూలు, వగైరా
...రెస్పాండెంట్లు

3, 4 రెస్పాండెంట్లకు నోటీసులు

3. M. నాగేంద్ర తండ్రి లేట్ M.V. సుధాకర్,
4. M. లావణ్య తండ్రి లేట్ M.V. సుధాకర్,
ఇద్దరూ పంగలి పేట, నంద్యాల టౌను, కర్నూలు జిల్లా, ప్రస్తుతం ఇంటి నెం.1–29–2–12, బనగానపల్లె గ్రామం, మరియు మండలం, కర్నూలు జిల్లా, (నంద్యాల జిల్లా).

పై నంబరు S.O.P లో M.V. సుధాకర్, 08–03–2009 వ తేదిన చనిపోయినాడని, అతనికి అర్జీదారు అయిన శాంతి @ M.రమాదేవి 2. M.ప్రియాంక అను వీరు M.V. సుధాకర్ కు వారసులమని వారసుల సర్టిఫికేట్ ఇప్పించమని సదరు లేట్ M.V. సుధాకర్‌కు 1వ రెస్పాండెంటు నుండి రావలసిన రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో 2/5 భాగం ఇప్పించమని అర్జీదాఖలు చేసినారు. ఇందులో 3,4 వ రెస్పాండెంట్లు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 13–12–2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 13-12-2022